DATE: 01-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 245

పేజీలు - 08
వెల: రూ 5/-

ఆదివారం 01 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



బీసీ సంక్షేమ శాఖకు నిధుల కేటాయింపు
బడ్జెట్ కేటాయింపులపై మంత్రి గంగుల సమీక్ష

2లో

పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు




నేడు మహాశివరాత్రి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(బుధవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.



# మాటల యుద్ధం

## కొలిక్కిరాని చర్చలు

- సైన్యాన్ని ఉపసంహరించుకోండి
- రష్యాను డిమాండ్ చేసిన ఉక్రెయిన్
- బెలారస్ వేదికగా రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య చర్చలు
- శాంతియుతంగా జరిగిన చర్చలు
- యూరోపియన్ దేశాలకు రష్యా షాక్
- బ్రిటన్ సహా 36 దేశాలకు విమానయానం నిషేధం!..
- రష్యాను గట్టిగా ఎదుర్కొంటున్న ఉక్రెయిన్
- రష్యాదళాలను మట్టుబెడుతున్న బలగాలు
- భారీ నష్టాన్ని ఎదుర్కొంటున్నా ఆగని రష్యా దాడులు

బెలారస్: బెలారస్ సరిహద్దులో సోమవారం ఉక్రెయిన్ – రష్యా ప్రతినిధుల మధ్య ఒక ముఖ్యమైన సమావేశం జరిగింది. యుద్ధం మధ్యలో జరిగిన ఈ శాంతి చర్చల సందర్భంగా ఉక్రెయిన్.. రష్యా ముందు పెద్ద డిమాండ్ చేసింది. ఉక్రెయిన్ నుండి రష్యా తన సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని చెప్పింది. అదే సమయంలో, క్రిమియా, డాన్‌బాస్ నుండి రష్యా తన బలగాలను ఉపసంహరించుకోవాలని కూడా డిమాండ్ చేశారు.

బెలారస్ వేదికగా రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. రెండు దేశాల మధ్య శత్రుత్వాన్ని అంతం చేసి శాంతిని నెలకొల్పేందుకు ఇరు దేశాల ప్రతినిధులు చర్చలు జరిపారు. ఉక్రెయిన్ ప్రతినిధి బృందంలో రక్షణ మంత్రి అలెక్సీ రెజ్నికోవ్, పాలక సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ ఫ్యాక్షన్ అధినేత డేవిడ్ అర మియా ,

– మిగతా 2లో

# 7నుంచి అసెంబ్లీ సమావేశాలు

## గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు

### తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

### అదేరోజు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి



హైదరాబాద్,ఫిబ్రవరి28: తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాల నోటిఫికేషన్ విడుదలయ్యింది. మార్చి 6న బడ్జెట్ ఆమోదంపై తెలంగాణ కేబినెట్ భేటీ జరగనుంది. సభ ఎన్ని రోజులు జరగాలనేది బీఏసీలో నిర్ణయించనున్నారు. మార్చి 7న ఆర్థిక మంత్రి హరీష్‌రావు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 2014, 1970లోనూ గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు జరిగాయి. మార్చి 7 ఉదయం 11:30 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కానుంది. సమావేశాలపై

– మిగతా 2లో

## 3రోజుల పాటు సీఎం ఢిల్లీ పర్యటన

తెలంగాణ సీఎం కేసీఆర్ ఢిల్లీకి బయల్దేరారు. బేగంపేట విమానాశ్రయం నుంచి స్పెషల్ ఫ్లైట్‌లో ఢిల్లీకి పయనమయ్యారు. 3 రోజులపాటు సీఎం కేసీఆర్ అక్కడే ఉంటారని తెలుస్తోంది. మంగళవారం ఉదయం సీఎం కేసీఆర్.. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కలుస్తారని తెలుస్తోంది.

– మిగతా 2లో



# ఉక్రెయిన్ సంక్షోభంపై ప్రధాని మోడీ సమీక్ష

### సరిహద్దు దేశాల్లో కేంద్రమంత్రుల పర్యవేక్షణ

### త్వరగా భారతీయుల తరలింపునకు చర్యలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి28: ఉక్రెయిన్-రష్యా మధ్య భీకర యుద్ధం కొనసాగుతూనే ఉంది.. ఓవైపు చర్చలు.. మరో వైపు యుద్ధం ఇలా.. రెండూ సాగుతున్నాయి.. మరోవైపు ఉక్రెయిన్ నుంచి భారతీయుల తరలింపు పక్రియను వేగవంతం చేసింది కేంద్రం..

– మిగతా 2లో

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా సత్తా చాటుతాం

### ప్రజా విశ్వాసం కోల్పోవడంతో పీకేతో మంతనాలు

### కేసీఆర్‌కు చెక్ పెడతామని బండి వ్యాఖ్యలు

### బీజేపీ పదాధికారుల సమావేశంలో వెల్లడి

### కేసీఆర్ పొలిటికల్ టూరిస్ట్ అన్న తరుణ్ చుగ్

### ఎప్రిల్ 14నుంచి తిరిగి రెండోవిడత యాత్ర



హైదరాబాద్,ఫిబ్రవరి28:తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా తమ సత్తా చాటుతామని, కేసీఆర్‌కు బుద్ధి చెబుతామని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్ బీజేపీ జోనల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. ఈనెల 6 నుండి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తొలుత హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించాం. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో హైదరాబాద్ నుండి చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్ అయ్యింది. అందుకే పార్లమెంట్ స్థాయి తొలి సదస్సు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14 నుండి రెండో

– మిగతా 2లో

## ప్రజానాడి






# శివరాత్రి జాతరకు ప్రత్యేకంగా వేములవాడ ముస్తాబు

- తాత్కాలిక టాయ్‌లెట్స్ .. పార్కింగ్ స్థలాల ఏర్పాటు
- యాత్రికులకోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు
- పట్టణంలో పలుచోట్ల ఫ్లెక్సీలతో రూట్ మ్యాపులు
- ఉమ్మడి జిల్లాలో ముస్తాబైన శైవక్షేత్రాలు
- ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక ఏర్పాట్లు
- శివరాత్రి వేడుకలకు సిద్ధంగా వేయిస్తంభాల గుడి
- కాకతీయ కళాసంస్కృతికి నిలయం త్రికూటాలయం
- అంగరంగ వైభవంగా వేడుకల నిర్వహణ
- కొమురవెల్లిలో శివరాత్రి వేడుకల సందడి
- భారీగా తరలిరానున్న భక్తులు

### ప్రత్యేక ఆకర్శణగా నిలవనున్న పెద్దపట్నం

వేములవాడ,ఫిబ్రవరి28: ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి సందర్భంగా 3 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. శివరాత్రి సదర్భంగా రాత్రి 9 గంటలకు నిశిపూజ, అనంతరం మహాశివరాత్రి పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు

– మిగతా 5లో

# మాటల యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

ఉప విదేశాంగ మంత్రి నికోలాయ్ తోచిట్స్కీ ఉన్నారు. అదే సమయంలో, రష్యా ప్రతినిధి బృందంలో మినసకీలోని మాస్కో రాయబారి, రష్యా ఉప రక్షణ మంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహాయకుడు వ్లాదిమిర్ మెడిన్స్కీ ఉన్నారు. ఉక్రెయిన్ ప్రతినిధి బృందం బెలారస్ నుండి %వీఐ-8మీఎ%-5 సైనిక రవాణా హెలికాప్టర్ ద్వారా శాంతి చర్చల కోసం బెలారస్ సరిహద్దుకు చేరుకున్నారు. ఒకవైపు చర్చలు జరుగుతుండగానే రష్యా సంచలన నిర్ణయం తీసుకుంది. యూరప్ దేశాల నిర్ణయంపై రష్యా గట్టి షాక్ ఇచ్చింది. బ్రిటన్, జర్మనీతో సహా 36 దేశాలకు రష్యా తన గగనతలాన్ని మూసివేసింది. ఈ దేశాలు రష్యాపై అనేక రకాల ఆంక్షలు విధించాయి. రష్యా విమానయాన సంస్థలకు తమ గగనతలాన్ని మూసివేయడానికి యూరోపియన్ యూనియన్ అంగీకరించింది. ఈ కారణంగా రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ జెనీవా పర్యటనను రద్దు చేసుకోవాల్సి



వచ్చింది. జెనీవాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి సమావేశానికి హాజరుకానున్నారు. ఇదిలావుంటే, రష్యా న్యూక్లియర్ స్క్వాడ్ విన్యాసాలు ప్రారంభించినట్లు రష్యా రక్షణ మంత్రి అధ్యక్షుడు పుతిన్‌కు తెలియజేశారు. ఈ వార్త రష్యన్ మీడియా నుండి వచ్చింది. రష్యా న్యూక్లియర్ స్క్వాడ్ విధిగా అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు. మరోవైపు అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది.

బెలారస్‌లోని మిన్స్క్‌లో ఉన్న తన రాయబార కార్యాలయాన్ని ప్రస్తుతానికి మూసివేయాలని అమెరికా నిర్ణయించింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ సమాచారం ఇచ్చింది. ఇదిలావుంటే, గత వారం రష్యా దాడి తర్వాత ఉక్రెయిన్‌ను విడిచిపెట్టిన 50 లక్షల మందికి పైగా ప్రజలు వెళ్లిపోయారని %ఖచీ% శరణార్థుల ఏజెన్సీ సోమవారం తెలిపింది. ఐక్యరాజ్యసమితి శరణార్థుల వ్యవహారాల హైకమిషన్ (యుఎన్‌హెచ్‌సిఆర్) చీఫ్ ఫిలిప్పో గ్రాండి ట్వీట్ ద్వారా ఈ సమాచారాన్ని తెలిపారు. జెనీవాకు చెందిన యుఎన్‌హెచ్‌ఆర్‌సి ప్రతినిధి షబియా మంటూ మాట్లాడుతూ, త్వరలో దేశాల వారీగా సంఖ్యల వివరాలను అందజేస్తానని చెప్పారు. మరోవైపు రష్యా ఉడుంపట్టుతో ఉక్రెయిన్‌లో పరిస్థితులు దారుణంగా మారాయి. ప్రజలు ఆందోళనతో ఉన్నారు.కొందరు దేశం విడిచి పారిపోతున్నారు. మరికొందరు కదనరంగంలో దూకుతున్నారు. రష్యాను నిలవరించేందుకు ఉక్రెయిన్ దళాలు గట్టిగానే పోరాడుతున్నాయి. ఈ క్రమంలో వేలాదిమంది రష్యన్ సైనికులను మట్టుపెట్టారు. దీంతో రష్యామరింతపట్టుదలతో ముందుకు సాగాలని నిర్ణయించింది. మరోవైపు ఆర్థిక ఆంక్షల నేపథ్యంలో రష్యా అతలాకుతలం అవుతోంది. ఓవైపు చర్చలకు ఆహ్వానిస్తూనే ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ మాత్రం ఆపడం లేదు. చర్చల ప్రక్రియపై ఉత్కంఠ నెలకొనగా.. మరోవైపు రష్యా సైన్యం, ఉక్రెయిన్ సైన్యం- సాధారణ పౌరుల మధ్య హోరాహోరీ యుద్ధం నడుస్తోంది. ఈ తరుణంలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానం మ్రియాను రష్యా కూల్చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ ఎయిర్‌ఫీల్డ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద విమానం మ్రియాను రష్యా దళాలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వ అధికారిక ట్విటర్ హ్యాండిల్ ఆదివారం రాత్రి ప్రకటించింది. మ్రియా అంటే అర్థం కల అని. దానిని కూల్చేశారు. కానీ, బలమైన, స్వేచ్ఛా, ప్రజాస్వామ్య యుతమైన ఉక్రెయిన్ కలను మాత్రం నెరవేరుస్తాం అని ఉక్రెయిన్ పేర్కొంది . ఈ విషయాన్ని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి దిమిత్రో క్యూలెబా ధృవీకరించారు. అతిపెద్ద ఎయిర్‌లిఫ్ట్ కార్గో.. ఆంటోనోవ్ డిజైన్ బ్యూరో 80వ దశకంలో(సోవియట్ యూనియన్‌లో ఉండగానే డిజైన్ చేసింది. 1985లో ఏఎన్-225 సిద్ధం కాగా.. మూడేళ్ల తర్వాత కార్యకలాపాలను మొదలుపెట్టింది. నిజానికి అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన వాటిని మోసుకెళ్లేందుకు ఈ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రూపొందిం చారు. సుమారు 640 టన్నుల బరువును మోసే సామర్థ్యం ఉంది ఈ విమానానికి. రష్యా దళాలు ఉక్రెయిన్ హోస్టోమెల్ ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న సందర్భంగా ధ్వంసం చేయగా.. శకలానికి సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. ఉక్రెయిన్‌పై రష్యా మిలిటరీ చర్య ఐదవ రోజూ కొనసాగుతున్నాయి. ఒకవైపు చర్చల మంత్రం పటిస్తూనే.. మరోవైపు అస్త్ర సన్యాసం చేయడానికి ఇరు దేశాలు మొగ్గు చూపించడం లేదు. రష్యా దళాలు ముందుకు వెళ్లడం.. ఉక్రెయిన్ దళాల ప్రతిఘటనతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టం భారీగానే సాగుతోంది. బాంబుల మోతతో దద్దరిల్లుతున్న ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్.. కార్‌కీవ్ నగరాల్లో దాడులను తక్షణమే నిలిపివేయాలని భద్రతా మండలిలో రష్యా దాడులకు వ్యతిరేకంగా భారత్ ప్రవేశ పెట్టిన తీర్మానం వీగిపోయింది. వీటో అధికారంతో రష్యా అడ్డుకుంది. ఈ సందర్భంగా.. ఉక్రెయిన్‌లోని తమ పౌరుల భద్రతపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. రష్యా దాడులను వెంటనే ఈ మేరకు భద్రతా మండలిలో ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్ పరిణామాలపై ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ.. యూకే ప్రధాని బోరిస్ జాన్సన్‌తో ఫోన్‌లో సంప్రదింపులు జరిపారు. రాబోయే 24 గంటలు ఉక్రెయిన్‌కు కీలకమని ఈ సందర్భంగా జెలెన్‌స్కీ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగి ఇప్పటికే ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అవసరమైతే అణ్వాయుధాల ప్రయోగానికీ సిద్ధమనే సంకేతాలు పంపుతున్నారు. ఏ క్షణంలోనైనా 'యుద్ధ విధులకు' దిగేందుకు సర్వ సన్నద్ధంగా ఉండాల్సిందిగా రష్యా అణ్వాయుధ దళాలను పుతిన్ ఆదివారం ఆదేశించారు. రక్షణ మంత్రి, ఆర్మీ చీఫ్ తదితరులతో ఆయన అత్యున్నత స్థాయి సమావేశం జరిపారు. నాటో దేశాధినేతల దుందుడుకు వ్యాఖ్యలకు, రష్యాపై, తనపై విధించిన కఠినమైన ఆంక్షలకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేశారు. పుతిన్ ప్రకటనతో అమెరికా, పాశ్చాత్య దేశాలు కలవరపడు తున్నాయి. వివాదం చివరికి అణు యుద్ధానికి దారితీస్తుందేమోనని భయపడుతున్నాయి. అదే జరిగితే వినాశకర పరిణామాలకు దారి తీస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వివాదంలో తలదూర్చే దేశాలపై అత్యంత కఠినంగా ప్రతి చర్యకు దిగుతామని యుద్ధానికి దిగిన సందర్భంగా పుతిన్ గట్టిగా హెచ్చరించడం తెలిసిందే. రష్యా తిరుగులేని అణు శక్తి అంటూ ఆ సందర్భంగా బెదిరించారు కూడా. ఉక్రెయిన్‌ను ఎలాగైనా ఓడించేందుకు రసాయనిక, జీవ రసాయన ఆయుధాల ప్రయోగానికి కూడా రష్యా దిగినా ఆశ్చర్యం లేదని ఇంగ్లండ్ విదేశాంగ మంత్రి లిజ్ ట్రుస్ హెచ్చరించడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజా పరిణామాలపై అమెరికా ఆందోళన వెలిబుచ్చింది. యుద్ధోన్మాదాన్ని అస్సలు అంగీకారం కాని స్థాయికి పుతిన్ తీసుకెళ్తున్నారని ఐరాసలో అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్డ్ దుయ్యబట్టారు. పుతిన్ గనక తన బాంబర్లు, యుద్ధ విమానా లను అణు దాడికి సన్నద్ధం చేసే పక్షంలో అది విపరిణామాలకే దారి తీయొచ్చు. అమెరికా కూడా అదే మాదిరిగా స్పందించక తప్పని పరిస్థితి తలెత్తుతుందని ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్‌లో న్యూక్లియర్ అనలిస్టు హన్స్ క్రిస్టెన్సన్ అభిప్రాయపడ్డారు. అది అంతర్జాతీయంగా పెను ఉద్రిక్తతలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఉక్రెయిన్‌లోని అణు విద్యుత్ కేంద్రాల భద్రతపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) ఆందోళన వెలిబుచ్చింది. వాటికి ప్రమాదం కలిగించే చర్యలకు దిగొద్దని రష్యాకు సూచించింది. అలాంటి చర్యలు భారీ ప్రాణ, పర్యావరణ నష్టానికి దారి తీయవచ్చని ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ మారియానో గ్రోసీ హెచ్చరించారు. వాటివద్ద పరిస్థితి ప్రస్తుతానికి అదుపులోనే ఉన్నట్టు ఉక్రెయిన్ నుంచి తమకు సమాచారముందని చెప్పారు. ఉక్రెయిన్‌లో నాలుగు అణు విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలోని 15 రియాక్టర్లు దేశ విద్యుత్ అవసరాల్లో సగం మేరకు తీరుస్తున్నాయి.

## 3రోజుల పాటు సీఎం ఢిల్లీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ఈమేరకు ఆయనతో ఓ సమావేశం కూడా ఏర్పాటు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ ఎయిమ్స్‌ను సందర్శించి హెల్త్ టెస్టులు చేయించుకోనున్నారు. అయితే, దేశ రాజకీయాల్లో కీలక పాత్ర చేపట్టేందుకు పూర్తి స్కెచ్‌తో కేసీఆర్ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇతర రాష్ట్రాల నేతలతో కీలక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే ఢిల్లీ సీఎంతోనూ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే.. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రేను కలిసిన సంగతి తెలిసిందే. అలాగే సినిమా నటుడు ప్రకాశ్ రాజ్‌ను కూడా కలిశారు. ఈమేరకు భాజపాకు వ్యతిరేకంగా మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే అనేక లోకల్ పార్టీల నాయకులతోనూ పలు దఫాలుగా సమావేశాలు నిర్వహిస్తామని సీఎం కేసీఆర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. సీఎం కేసీఆర్ 3 రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులను కలవనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన హామీలతోపాటు పలు సమస్యలు, అలాగే తెలంగాణకు రావాల్సిన నిధులపై మాట్లాడనున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ అవుతారా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది.

# బీసీ సంక్షేమ శాఖకు నిధుల కేటాయింపు

హైదరాబాద్,ఫిబ్రవరి28: 2022-23 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో బీసీ సంక్షేమ శాఖకు అవసరమైన నిధుల కోసం చేయాల్సిన ప్రతిపాదనలపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇదివరకే శాఖాపరంగా అవసరమున్న నిధులపై అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేసిన మంత్రి సోమవారం ఖైరతాబాద్‌లోని తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ఎంబీసీ, బీసీ కార్పొరేషన్ లు, బీసీ ఫెడరేషన్ లు, కల్యాణ లక్ష్మి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆత్మగౌరవ భవనాలు, తదితర అమలవుతున్న బీసీ సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలకు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక శాఖకు సమర్పించాల్సిన బ్జడెట్ పై కసరత్తు నిర్వహించారు. నిర్వహణ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించేలా బ్జడెట్ ప్రతిపాదనలు రూపొందించామని మంత్రి గంగుల తెలిపారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎండి, మహాత్మాజ్యోతిబాపూలే గురుకులాల కార్యదర్శి మల్లయ్యబట్టు, బీసీ స్టడీసర్కిల్ ఎండీ అలోక్ కుమార్, వడ్డెర ఫెడరేషన్ ఎండి బాలాచారి, రజక ఫెడరేషన్ ఎండీ చంద్రశేఖర్, నాయీబ్రాహ్మణ పెడరేషన్ ఎండీ విమలాదేవి బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బీసీల ఉన్నతి కోసం కేసీఆర్ సర్కార్ విశేష కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ మేరు సంఘం నిర్వహించిన ప్రపంచ టైలర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. నేతన్న నేసిన వస్త్రాన్ని మనిషికి తగ్గట్టు అందంగా మలిచేది దర్జీలని, వారు కుట్టిన బట్టలతోనే హుందాతనం వస్తుందన్నారు. విలియమ్స్ హౌవో పిబ్రవరి



28న కుట్టుమిషన్ కనుగొన్న సందర్భంగా టైలర్లందరికీ గుర్తుంపు లభించిందన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా మేరు కులస్తులకు హైదరాబాద్ అత్యంత విలువైన ఉప్పల్ భగాయత్‌లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరా స్థలంతో పాటు కోటి రూపాయలు కేటాయించిందన్నారు. బీసీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఉన్నత వర్గాలకు దీటుగా బీసీ గురుకులాల్లో విద్యను అందిస్తున్నామన్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మంత్రి గంగులతో పాటు బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రావు, మేరు సంఘం తెలంగాణ అధ్యక్షుడు కీర్తి ప్రభాకర్, నేతలు దీకొండ నర్సింగరావు, వెంకటేష్ తధితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ సంక్షభంపై ప్రధాని మోడీ సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

ఉక్రెయిన్‌లో ఇంకా 15 వేల మంది భారతీయులు చిక్కుకున్నారు.. వారంతా ఉక్రెయిన్ సరిహద్దు దేశాలకు తరలివస్తున్నారు.. దాడులు జరుగుతుండడంతో భయపడిపోతున్నారు.. పోలండ్‌లో భారతీయులపై అక్కడి స్థానిక పోలీసులు దాడులు చేశారు.. దీంతో ఉక్రెయిన్ సరిహద్దు దేశాలకు మంత్రులను పంపాలని భావిస్తోంది కేంద్రం. ఉక్రెయిన్ సంక్షోభంపై ఉన్నత స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ.. ఉక్రెయిన్ సరిహద్దు దేశాలైన రొమేనియా, హంగేరి, స్లోవక్ రిపబ్లిక్, పోలాండ్‌కు కేంద్ర మంత్రులను పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. రొమేనియా, హంగేరి, స్లోవక్ రిపబ్లిక్, పోలాండ్‌కు కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పురి, జ్యోతిరాదిత్య సింధియా, కిరణ్ రిజిజు, వీకే సింగ్‌ను పంపించనుంది కేంద్ర ప్రభుత్వం.. ఉక్రెయిన్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. ఆపరేషన్ గంగాను సీరియస్‌గా తీసుకున్న కేంద్రం.. భారతీయ విద్యార్థులను తీసుకువచ్చే కార్యక్రమాలను వేగవంతం చేసింది.. కాగా, ఉక్రెయిన్‌లో ఇంకా దాదాపు 15వేల మంది భారతీయ విద్యార్థులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. బంకర్లు, బాంబు షెల్టర్లు, హాస్టల్ బేస్‌మెంట్లలో వాళ్లంతా తలదాచుకుంటున్నారు. గత గురువారం రష్యా దాడులు ప్రారంభించడానికి ముందు కొంత మంది విద్యార్థులు ఉక్రెయిన్ వీడి వచ్చారు. ఇక, అక్కడ చిక్కుకున్నవారి తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది.. ఇప్పటికే ఐదు విమానాలు భారత్‌కు చేరుకున్నాయి.. అక్కడి నుంచి సొంత రాష్ట్రాలకు విద్యార్థులను తరలించే ప్రక్రియను ఆయా రాష్ట్రాలు చేపట్టాయి.

# 7నుంచి అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, సుదీర్ఘంగా చర్చించి తేదీలను ఖరారు చేశారనిసమాచారం. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు అందుబాటులో ఉన్న మంత్రులు, ఆర్థిక శాఖ కార్యదర్శి, సీఎంవో అధికారులు హాజరయ్యారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్జడెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి కసరత్తు చేస్తోంది. 2022- 23 రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నిర్వహణ తేదీలను ఖరారుచేయడానికి సీఎం కేసీఆర్.. ప్రగతిభవన్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఇతర నిర్వహణ వ్యయానికి సంబంధించిన పద్దులు సిద్ధం అయ్యాయని తెలుస్తోంది. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ఇతరత్రాలకు సంబంధించిన ప్రగతిపద్దు తయారీ శరవేగంగా సాగుతోంది. ఉద్యోగుల వేతన సవరణ, కొత్త ఉద్యోగాల నియామకాలకు అవసరమైన మొత్తాన్ని నిర్వహణ పద్దులో సర్దుబాటు చేశారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను మార్చి నెలాఖరులోగా ఆమోదించాలి. ఆలోగా ఉభయ సభలు పద్దుకు ఆమోదం తెలపాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పునర్నిర్మాణం చేసిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి.. ఆలయ మహా కుంభ సంప్రోక్షణ ముహూర్తాన్ని మార్చి 28న ఖరారు చేశారు. ఆ ముహూర్తంలోగా బడ్జెట్ సమావేశాలు ముగించనున్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా సత్తా చాటుతాం

మొదటిపేజీ తరువాయి..

దశ 'ప్రజా సంగ్రామ యాత్ర' ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. .సీఎం కేసీఆర్ జనగామ సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేదన్నారు. అదే జనగామలోనే మార్చి నెలాఖరులో బీజేపీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ సత్తా చూపిస్తామన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల సంఘానికి సమర్పించిన తప్పుడు అఫిడవిట్ పై ఫిర్యాదు చేసిన వారిని పోలీసులే కిడ్నాప్ చేయడం అత్యంత దారుణం అన్నారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాలతో పోలీసులు ఫిర్యాదు దారులను పోలీసులే కిడ్నాప్ చేశారు.మంత్రి శ్రీనివాస్ గౌడ్ అవినీతి, భూ కబ్జాలను సహించలేక ఫిర్యాదు చేస్తే కిడ్నాప్ చేయడం అన్యాయమన్నారు. బీజేపీ ఆందోళనతో కిడ్నాప్ చేసిన ఫిర్యాదు దారులను పోలీసులు బయటకు తీసుకొచ్చినప్పటికీ వారిపై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. ఎన్నికల కమిషన్ మంత్రి తప్పుడు అఫిడవిట్ పై ఎన్నికల కమిషన్ విచారణ ముగిసే వరకుల 6 గురు ఫిర్యాదు దారులను జైల్లో పెట్లడమే లక్ష్యంగా కేసులు నమోదు చేశారు.చట్టబద్దంగా కొట్లాడే ధైర్యం లేని సీఎం అడ్డగోలుగా గెలిచి అవినీతికి పాల్పడుతున్న మంత్రికి వత్తాసు పలుకుతూ కిడ్నాప్ లు చేయించడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ఇలాంటి దారుణాలను అడ్డుకుని తీరుతుంది. మంత్రి రాజీనామా చేసే వరకు పార్టీ పరంగా ఆందోళనలను కొనసాగిస్తాం. రాబోయే రోజుల్లో మంత్రులతోపాటు టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలపై జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉద్యమిస్తాం.గత ఎన్నికలకు ముందు ఆయా నేతలు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లలో చూపిన ఆస్తులను, ఎమ్మెల్యేలు, మంత్రులయ్యాక సంపాదించిన ఆస్తులను బేరీజు వేసి వాటి ఆధారంగా విచారణ జరిగేదాకా ప్రజా క్షేత్రంలో పోరాడతామన్నారు. బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలవల్లే బెంగాల్ లో బీజేపీ ఓట్ల శాతం 40 శాతం దాటింది. గత ఎన్నికలతో పోలిస్తే తెలంగాణలో బీజేపీ ఓట్ల శాతం గణనీయంగా పెరుగుతోంది. దుబ్బాక, జీహెచ్ఎంసీ, హుజూరాబాద్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. హైదరాబాద్ సిటీలో బీజేపీ ఓటు బ్యాంక్ 60 శాతానికి పెరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతైంది. గత ఎన్నికల ఫలితాలతోపాటు వివిధ సర్వేల్లో వెల్లడైన ఫలితాలే నిదర్శనం. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలియడంతో సీఎం కేసీఆర్ బోగస్ సర్వే ఫలితాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయిస్తున్నారు. తెలంగాణ ప్రజలు నరేంద్ర మోదీ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని బండి సంజయ్ అన్నారు. ప్రశాంత్ కిషోర్‌లు బీజేపీకి అవసరం లేదని ఆ పార్టీ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ పేర్కొన్నారు. బీజేపీ బూత్ స్థాయి కార్యకర్త ఒక పీకేతో సమానమన్నారు. భారతదేశానికే కాదు.. ఉక్రెయిన్‌కి కూడా కేసీఆర్ ప్రధాని అవుతారని సెటైర్లు వేశారు. తెలంగాణను వదిలేసి.. కేసీఆర్ పొలిటికల్ టూరిస్ట్‌లా తిరుగుతున్నాడని తరుణ్ చుగ్ పేర్కొన్నారు. ఢిల్లీ సీఎంతో సమావేశం అయినంత మాత్రాన.. కేసీఆర్ బీజేపీని ఏమీ చేయలేరన్నారు.

తమ అవినీతిని దాచిపెట్టేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. కేసీఆర్ ముఖంలో భయం కనిపిస్తోందని.. ప్రశాంత్ కిషోర్ ఏమీ చేయలేరన్నారు. ఇదిలావుంటే ఏప్రిల్ 14 నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రెండో విడత పాదయాత్ర చేపట్టనున్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగిశాక సంజయ్ ఈయాత్ర చేయనున్నారు. ఇప్పటికే 36 రోజులపాటు మొదటి విడత పాదయాత్ర సాగింది.రెండో విడతలో 200 రోజులపాటు యాత్ర చేయాలని సంజయ్ నిర్ణయం తీసుకున్నారు. ఐదు విడతలుగా బండి సంజయ్ పాదయాత్ర చేయనున్నారు. కరోనా దృష్ట్యా రెండో విడత యాత్ర ఆలస్యంగా ప్రారంభమవుతుందని బీజేపీ అధిష్ఠానం తెలిపింది. రెండో విడత యాత్రని మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.

## అమూల్ పాలపై రూ.2 పెంపు

హైదరాబాద్,ఫిబ్రవరి28: సామాన్యుడి నెత్తిపై మరింత భారం పడనుంది. ఇప్పటికే కరోనా సమయంలో నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజలపై




అదనంగా భారం పడనుంది. పాల ధరలను పెంచుతున్నట్టు అమూల్ సంస్థ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. లీటర్ పాలపై రూ. 2 పెంచుతున్నట్టు ఆ సంస్థ యాజమాన్యం తెలిపింది. దీంతో, పెరిగిన ధరలు మార్చి 1వ తేదీ మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. కాగా, అమూల్ బ్రాండ్‌లో ఉన్న అన్ని రకాల పాల ఉత్పత్తులకు కొత్త ధరలు వర్తించనున్నాయి. ఆవు, గేదె పాలకు చెందిన అన్ని రకాల ఉత్పత్తులపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఇదిలా ఉండగా.. అమూల్ సంస్థ చివరి సారిగా గతేడాది జూలైలో పాల ధరలను పెంచింది. మరోవైపు తమ కస్టమర్లకు అమూల్ సంస్థ ట్విట్టర్ వేదికగా శివరాత్రి శుభాకాంక్షలను తెలిపింది.

## భ్రష్టుపట్టిన తెలంగాణ విద్యావిధానం

### డిఎస్సీ నియామకాలు లేవు... కెజి టూ పిజి లేదు

### మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల,ఫిబ్రవరి28: తెలంగాణ ప్రభుత్వం విద్యావిధానంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. డిఎస్సీలు లేవు..కెజి టూ పిజి లేదు..ఫీజులపై నియంత్రణ లేదు అంటూ విమర్శలు గుప్పించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో పూర్తిగా విఫలమైందన్నారు.. కేసీఆర్ కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ ఏమైందని ప్రశ్నించారు.. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ విద్యాలయాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ విద్యావ్యవస్థను ప్రోత్సహిస్తుందని ఆరోపించిన ఆయన.. రాబోయే విద్యాసంవత్సరం నుండి ప్రభుత్వం పాఠశాలల్లో ఆంగ్ల పాఠశాలలు బలోపేతం అవుతాయిని కేసీఆర్ ప్రకటించారు.. కానీ, సరైన వసతులే లేవన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉద్యోగ నియామకాలు చెప్పట్టాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనను మెరుగుపరచడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమన్ని స్వాగతిస్తున్నాను.. వచ్చే విద్యాసంవత్సరంలోపు టీచర్ ఎలిజిబుల్ పరీక్ష నిర్వహించాలని కోరారు. విద్యా వ్యవస్థలో పార్ట్ టైం స్వీపర్ లను తొలగించారని.. రాష్ట్రంలో ఉన్న 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిన స్వీపర్స్ ను నియమించాలని డిమాండ్ చేశారు.. ఇక, మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు చేసిన ఆదుకోలేదని ఫైర్ అయ్యారు

### కొమురవెల్లి మల్లన్నకు పెరిగిన ఆదాయం

సిద్దిపేట,ఫిబ్రవరి28:కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 7వ ఆదివారం సందర్భంగా రూ. 36,87,546 ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గీస భిక్షపతి తెలిపారు. శని, ఆదివారాలలో పట్నాలు, విశిష్ట దర్శనం, శీఘ్రదర్శనం, గదుల కిరాయిలు, పులిహోర, లడ్డూ ప్రసాదాల విక్రయం, వీఐపీల దర్శనాల ద్వారా ప్రతి ఆదివారం స్వామి వారికి ఆదాయం సమకూరుతున్నట్లు తెలిపారు. నెల 26న(శనివారం) రూ.4,17,080, ఆదివారం రూ.32,70,466 వచ్చినట్లు తెలిపారు. రెండు రోజులకు మొత్తం ఆదాయం రూ. 36,87,546 స్వామి వారి ఖజానాకు సమకూరినట్లు వివరాలను వెల్లడించారు. శ్రీ మల్లికార్జున స్వామివారి బ్రహ్మోత్సవాలు మరో నాలుగు వారాలతో పాటు పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమాలు ఉన్నందున స్వామి వారికి ఆదాయం రెట్టింపు కానుందని, ఉత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నట్లు తెలిపారు..

## ఉక్రెయిన్‌లో ఇంకా కష్టాలు పడుతున్న పలువురు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28: ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో విదేశీయులు ముఖ్యంగా అక్కడ విద్యాభ్యాసం కోసం వెళ్ళిన భారతీయులు నానా అవస్థలు పడుతున్నారు. తెలుగు విద్యార్థులు నానా కష్టాలు పడుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. కరీంనగర్ జిల్లా రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన యువతి కదారి సుమాంజలి ఉక్రెయిన్ లో ఇక్కట్లు పడుతోంది. ఆమె అవస్థలు అన్నీ ఇన్నీకావు. 4 రోజుల నుంచి ఆహారం కూడా లేదని ఆమె ఆవేదన చెందుతోంది. కూతురి కష్టాలు చూసిన తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఎంబసీ అధికారులు భోజన సదుపాయం కల్పించాలని కోరుతున్నారు. తమ కూతురు రూంలో వుందన్నారు సుమాంజలి తల్లి. అక్కడి పరిస్థితి బాంబులు పడుతున్నాయి. ఎయిర్ పోర్ట్ లో వున్నా.. సరైన వసతి లేదు. బోర్డర్ రావడానికే అవకాశం లేదంటోంది సుమాంజలి. బాంబు చప్పుడు వినిపిస్తే బంకర్లలోకి వెళుతున్నారు. షాపుల్లో ఏం దొరకడం లేదన్నారు. కేంద్రం వెంటనే స్పందించాలని, క్షేమంగా ఇంటికి చేర్చాలంటున్నారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో సుమాంజలి ఇరుక్కుపోయింది. అక్కడినించి సరిహద్దులు దాటాలంటే 800 కిలోమీటర్లు దూరం వుందన్నారు సుమాంజలి అన్న. మరోవైపు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ గంగ కొనసాగుతోంది. బుడాఫెస్ట్ నుంచి ఢిల్లీకి చేరుకుంది ప్రత్యేక విమానం. ఢిల్లీకి చేరుకున్నారు 240 మంది భారతీయులు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ నుంచి 1346 మంది భారతీయులను తరలించారు.



## పద్మశాలి సేవా సంఘ నూతన అధ్యక్షులుగా ఆకుబత్తిని శ్రీనివాస్

**జగిత్యాల పిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఆదివారం పోపా ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల పద్మశాలి సేవా సంఘం, ఎన్నికలలో అధ్యక్షునిగా ఆకుబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా చింతకింది రవిచందు, ప్రధాన కార్యదర్శి గా తాటిపాముల వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి గా బోగ రాజుకుమార్, కోశాధికారి గా మానపురి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా మ్యాన శబరిమహేష్, గుండేటి స్వరాజ్యలక్ష్మి, ద్యావనపల్లి రాజేందర్, మ్యాన రమేశ్, చెట్ పల్లి గణేశ్, బొద్దున రాజేశ్ లు 6 గురు డైరెక్టర్లుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఏ.వి.ఎన్. రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

### జీవనది ఫౌండేషన్ పోస్టరును ఆవిష్కరించిన మంత్రి కొప్పుల

**హైదరాబాద్ ఫిబ్రవరి28 (ప్రజామంటలు):** మహాశివరాత్రి సందర్భంగా నగరానికి చెందిన జీవనది ఫౌండేషన్ రూపొందించిన పోస్టరు, జ్యూట్ బ్యాగులను మంత్రి కొప్పులఈశ్వర్ ఆవిష్కరించారు. నదీజలాలు పవిత్రమైనవి, ప్రాణాధారమైనవి, నీటిని కలుషితం చేయకండి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుద్దామంటూ ఫౌండేషన్ ప్రచారం నిర్వహిస్తున్నది. ఫౌండేషన్ తమ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రూపొం



దించిన వాల్ పోస్టర్లు, జ్యూట్ బ్యాగులను మంత్రి కొప్పుల హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులను, ఉపాధ్యక్షురాలు బెల్లం మాధవి తదితరులను మంత్రి కొప్పుల అభినందించారు.

## హనుమాన్ గుడి దేవస్థానం అధ్యక్షుడిగా భాషవేణి రాజేష్ యాదవ్

**హుజూరాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో హనుమాన్ దేవస్థానం కమిటీ నియామకం సర్పంచ్ మంద మంజుల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సింగాపూర్ హనుమాన్ దేవస్థానం నుతన కమిటీ గౌరవ అధ్యక్షులు యువ నాయకులు వొడితల ప్రణవ్ బాబు, ప్రజా నాయకులు వొడితల ఇంద్రనీల్, అధ్యక్షులు భాషవేణి రాజేష్ యాదవ్, ఉపాధ్యక్షులు కేశవేణి మోహన్, ప్రధాన కార్యదర్శి రాచమల్ల వేణు కుమార్, కార్యదర్శి జోంగోని సతీష్ గౌడ్ మరియు కోశాధికారి పెసర రాజు లను ఎన్నుకోవడం



జరిగింది. అనంతరం భాషవేణి రాజేష్ యాదవ్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పు చెప్పిన యువకులకు గ్రామ సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదములు. గుడి అభివృద్ధికి నా వంతు కర్తవ్యం విజయవంతంగా పూర్తి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

**కొడిమ్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** కొడిమ్యాల మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. టైలర్స్ డే ను పురస్కరించుకొని మేరు




సంఘం ఆధ్వర్యంలో శంకరదాసమయ్య కు పూలదండ వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దీకొండ గంగాధర్ ఉపాధ్యక్షులు సోమ నర్సయ్య మరియు సంఘ సభ్యులు దీకొండ గంగారాం దీకొండ అచ్చయ్య, రామగిరి నారాయణ, మాస్టర్ రాజయ్య, దీకొండ గంగాధర్ రాపర్తి నర్సింగరావు, రాపర్తి జనార్దన్, దీకొండ స్వామి, దీకొండ భాస్కర్, సోమ వెంకటి కందుల నర్సయ్య, రాపర్తి సత్యం, సోమ దేవదాస్, రాపర్తి లక్ష్మణ్, దీకొండ చంద్రశేఖర్, దీకొండ అశోక్, దీకొండ నరేష్, దీకొండ శ్రీనివాస్, దీకొండ సంతోష్, (పి.సి) దీకొండ వివేక్, రాపర్తి నవీన్, దీకొండ సంతోష్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ మడేలేశ్వరస్వామి ఆలయంలో జరిగిన రుద్ర హెూమం

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని సోమవారం రుద్ర హెూమం నిర్వహించారు. ఉదయము స్థాపిత దేవతల అర్చన, మూలమూర్తి కి పంచామృత అభిషేకము నిర్వహించారు. భక్తులు



విశేష సంఖ్యలో రుద్ర హెూమంలో పాల్గొని నేత్రానంద భరితులయ్యారు. వైదిక క్రతువులు సిరిసిల్ల రాధాకృష్ణశర్మ, సిరిసిల్ల కపిల్ శర్మ, పాలెపు చంద్రశేఖర్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల పార్థసారధి శర్మ తదితరులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి పరమశివుని పూజించారు. కాగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించారు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు హెూమ ప్రసాదాన్ని అందజేసి మార్జనం నిర్వహించారు.

## జవహర్‌లో రెడ్ కలర్ డే వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** వీకెండ్ సందర్భంగా స్థానిక జవహర్ విద్యా మందిర్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రెడ్ కలర్ డ్రెస్ లో పాఠశాలకు విచ్చేసి టమాటో, ఆపిల్ దానిమ్మపండు, ఎర్ర రంగు లో ఉన్న వివిధ రకాల పండ్లను, పూలను, కూరగాయలను తెచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల చైర్మన్ బోయినపల్లి జగన్మోహన్ రావు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్టంలో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థ

**25 వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి**

**మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలి**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్**

**జగిత్యాల, ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



విమర్శించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... గడిచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రయివేటు విద్యను ప్రోత్సహించడం, రాష్ట్రంలో ప్రయివేటు విశ్వ విద్యాలయాలకు అనుమతులిస్తూ ప్రభుత్వం విద్యావిధాణాన్ని పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ విద్య పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాబోయే విద్యాసంవత్సరం నుండి ప్రభుత్వం పాఠశాలల్లో ఆంగ్ల మధ్యమాన్ని భోదిస్తూ పాఠశాలలు బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉద్యోగ నియామకాలు చెప్పట్టాలని అప్పుడే ఆశించిన ఫలితాలు ఉంటాయని జీవన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోదనను మెరుగుపరచడానికి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ నియామకాలను వెంటనే చెప్పట్టలని డిమాండ్ చేశారు. మర్చి నేలలో ఉపాధ్యాయ అర్హత టెస్ట్ (టెట్) నిర్వహించి ఫలితాలు ప్రకటించి ఏప్రిల్ లో ఉపాధ్యాయ లిఖిత పూర్వక పరీక్ష నిర్వహించి మే లో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ చెపడితేనే జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోపు చర్యలు చేపడితే ప్రభుత్వ లక్యం నెరవేరె అవకాశముంటుందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో 30 వేల పాఠశాలలున్నాయని గతంలో పార్టైమ్ స్విపర్లు%శీ%టే వాటిని తొలగించిందని దాంతో పాఠశాలలో పరిశుభ్రత కరువైందని విమర్శించారు.ప్రతి పాఠశాలకు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ద్వారా నైనా ఒక స్విపర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు చేసిన అదుకోలేదని, ఈప్పటికైనా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలంటే వారానికి 3 కోడిగుడ్లు ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు కనీస వేతనం అందించాలని సూచించారు. పాఠశాలలో స్వీపర్ల ను ఉపాధి హామీ జాబ్ కార్డు దారులను నియమించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పిస్తూనే ఉపాధ్యాయ నియామకాలు చేపడితేనే ప్రభుత్వం ఆశించిన ఆంగ్ల మాధ్యమ బోధన సక్సెస్ అవుతుందని జీవన్ రెడ్డి చెప్పారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కళ్ళేపెల్లి దుర్గయ్య,కౌన్సిలర్ నక్క జీవన్, నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, బీరం రాజేష్, నేహాల్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం

**హుజూరాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** సర్ సివి రామన్ జన్మదినం పురస్కరించుకొని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ జీవితంలో సైన్స్ ఒక భాగమని, సైన్స్ అంటేనే కొత్త పరిశోధనలకు నిలయం అని ఈ భూగోళంలో జరిగే సంఘటనలు సైన్స్ పై ఆధారపడి ఉంటాయని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండ బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్ ఒక ముఖ్యమైన శాస్త్రమని విద్యార్థులందరూ లాజికల్ గా ఆలోచించి నప్పుడే సమస్యలకు సమాధానం దొరుకుతుందని, లెర్నింగ్ బై డూయింగ్ కి అవకాశమున్న సబ్జెక్టు సైన్స్ అని తెలిపారు. తర్వాత విద్యార్థులు తయారుచేసిన చార్టులు మోడల్స్ చూపిస్తూ అవి పనిచేసే విధానాన్ని విద్యార్థులు చక్కగా




వివరించారు. ఆ తర్వాత నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్ లో సివి రామన్ టీమ్ ప్రథమ బహుమతి ఎంఎస్ స్వామినాథన్ టీమ్ ద్వితీయ బహుమతిని పొందారు. ఈ కార్యక్రమంలో లో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ దాసరి తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ కొండబత్తిని శ్రీనివాస్, సైన్స్ అధ్యాపకులు అనూష, పృథ్వీరాజ్, వెంకటేష్ లు మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవానికి ప్రతీక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల చలిగల్ గ్రామంలో 20 డబల్ బెడ్ రూం ఇండ్లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన 4 గురు ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువగల చెక్కులను, ముగ్గురు లబ్దిదారులకు సీఎం సహాయ నిది ద్వారా మంజూరైన ఒక లక్ష రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నిరుపేదలు ఆత్మ గౌరవంతో జీవించాలనే ముఖ్యమంత్రి సంకల్పంతో పేదవారికి సొంతింటి కల సాకారమైంది.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కరోనా వల్ల కొంత ఆలస్యం అయిందని జగిత్యాల పట్టణంలో 4,500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం దశలో ఉన్నాయని రూపాయి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి నిరుపేదలకు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే అన్నారు.

నిరుపేదలకు సొంతింటి కళ సాకారం కావడం వారి కళ్లలో ఆనందం చూడడం ముఖ్యమంత్రి తమకు కల్పించిన



గొప్ప భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, రైతు బందు మండల కన్వీనర్ లు రవీందర్ రెడ్డి, శంకర్, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జాన్, ఎంపిటిసి ల ఫోరం మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ మోహన్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు శేఖర్, సోహెల్, షకీల్, అసిఫ్, రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులను విస్మరిస్తున్న ప్రభుత్వం

**పాల ధర పెంచి ఆదుకోవాలి**

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** పాడి రైతులకు పాల ధర పెంచి ఆదుకోవాలని జనగామ జిల్లాలో విజయ పరిరక్షణ సమితి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ%శీ% అధ్యక్షులు అందరు కలిసి జిల్లా కలెక్టర్ ఏవో,ఏకె మన్సూరి ని కలిసి పాడిరైతుల సమస్యలతో కుడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం విజయపరిరక్షణ సమీతి జనగాం జిల్లా ఇంచార్జి లు ధర్మరెడ్డి,సాదం రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2014 లో ఏర్పాటు చేసినానంతరం రాష్ట్రంలో విజయ డైరికి పాలు పోసే పాడి రైతులకు ప్రభుత్వం లీటర్ కు 4 రూపాయల ప్రోత్సాహం ఇస్తామని, 2016 సంవత్సరం వరకు 15 రోజులకోసారి ఇచ్చే పాల బిల్లుతో కలిపి ఇచ్చి, తరువాత పాడి రైతుల బ్యాంక్ ఖాతాలో ఇన్స్టంట్ వేస్తామని నెలలు గడిచిన బ్యాంక్ ఖాతాలో పడిన పరిస్థితి లేదని, పాడి రైతులు పశువులను పోషించాలంటే దాణా ఖర్చులు విపరీతంగా పెరగడం అనేక కష్టాలు పడుకుంటూ పశువులను పెంచుతుంటే, ప్రభుత్వం పాల ధర 8 సంవత్సరాల నుండి పెంచకుండా, ఈ మధ్యలో అవు పాలకు 2.88 రూపాయలు. గేదె పాలకు 4.88 రూపాయలు మాత్రమే పెంచారు. ప్రభుత్వం పాడిరైతుల పైన బారెడు ప్రేమ చూపించి ఎర్ర చీమంత రేట్ పెంచి, పాడి రైతులు మేము పెంచిన రేటుతో పాడి రైతులు విజయడైరికి పాలు పోసీ ధనవంతులు అవుతారని గొప్పలు చెప్పడం తప్ప అది ఆచరణలో పాడి రైతులు బాగు కోసం కాదు అని ఆయన విమర్శంచారు. ప్రభుత్వం ఇప్పటికైన మేల్కొని వెంటనే అవు



పాలకు 3 వెన్నశాతం లీటర్ కు 45 రూపాయలు, గేదె పాలు 5 వెన్నశాతం లీటర్ కు 60 రూపాయలకు పెంచి పాడి రైతులను ఆదుకోవాలని లేని యెడల మార్చిలో జరుగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రంలోని పాడి రైతులందరిని ఏకం చేసీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సోసైటీల అధ్యక్షులు గోడిశాల వెంకన్న, భూక్యా శ్రీనివాస్, వడ్లురి వెంకన్న, తాటికొండ బాబు, యార సోమన్న, భూక్యా రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయం వద్ద రశీదు సిస్టంను ఎత్తివేయాలి

**జన్నారం ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని కవ్వాల్ పోచమ్మ ఆలయం వద్ద అభివృద్ధి పేరిట లంబాడా తెగకు చెందిన సర్పంచు కమిటీ వేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమ మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు అన్నారు. ఆదివారం కవ్వాల్ పోచమ్మ ఆలయం వద్ద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన తొమ్మిది తెగల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడారు. ఆలయం వద్ద రక రకాల రంగులు పూసి తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. గిరిజన ఆదివాసీలో ఉన్న తొమ్మిది తెగల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో తమను బతకనివ్వాలని గిరిజన సంఘం నాయకులు అన్నారు. ఆలయ భూమిని కబ్జా చేయడానికి చూస్తున్నారని పేర్కొన్నారు. వారం రోజుల క్రితం తహసీల్దార్‌కు, ఎస్ఐకి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. విష యం తెలుసుకున్న ఏసీపీ రష్మీపెరుమాళ్ సంఘటన స్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు. అనంతరం ఆదివాసీ నాయకులు పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనకరాజు కుశాల్యను సన్మానించారు. నాయకులు పర్చక సుధాకర్, హన్మంత రావు, కోలా తిరుపతి, భుజంగరావు, సుగుణ, గోపి, పటేల్, కురుసింగ్, చెన్నూరు ఏసీపీ నరేందర్, లక్సెటిపేట సీఐ కరీముల్లాఖాన్, ఎస్ఐలు సతీష్, సాంబమూర్తి, చంద్రశేఖర్, అదనపు ఎస్ఐ హైమావతి తదితరులు పాల్గొన్నారు.



శివరాత్రి సందర్భంగా

## కొమురవెల్లికి ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ లక్ష్మీ ధర్మ**

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం జనగామ డిపో నుండి కొమురవెల్లికి ప్రతీ 15 నిమిషాలకు ఒక బస్ ను ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ లక్ష్మీ ధర్మ తెలిపారు. ఈ సందర్భంగా బస్ సర్వీస్ లను జనగామ డీసీపీ సీతారాం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను



వినియోగించుకోవాలని అన్నారు. ప్రయాణికులు కోరితే వేములవాడ, రామప్ప లాంటి దర్శనీయ ప్రదేశాలకు 30 మంది ఉంటే ప్రత్యేక బస్ ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ తెలిపారు. అవసరం ఉన్న వారు 7382 85 2818 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి. కృష్ణ, కర్ణాకర్, నరేష్, యాదగిరి పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ఫెయిర్

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సైన్స్ ఎక్స్పో 2022 సందర్భంగా పాఠశాలలో సోమవారం రోజున నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల ప్రదర్శన పలువురి దృష్టిని ఆకర్షించింది. విద్యార్థులు వారి మేధో సంపత్తిని ఉపయోగించారు. పార్ట్స్ ఆఫ్ స్పీచ్ ను యు. జశ్వంత్ రాజ్, సాయి అనిరుద్, సమర్ జీత్ లు, అలాగే మూత్రపిండ వ్యవస్థ గురించి 6 తరగతి విద్యార్థిని రఘు నందిని చేసిన పెయిర్ ఆకట్టుకుంది. బంగాళాదుంపల నుండి విద్యుత్తు



బల్బులు వెలిగేలా చిన్నారి చేసిన ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది.

## శ్రీ పంచకోసు రామలింగేశ్వరస్వామి 61వ శివరాత్రి బ్రహ్మోత్సవములు

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చీటాకోడూర్ గ్రామంలో శ్రీపంచకోసు రామలింగేశ్వరస్వామి 61వ సంవత్సర వార్షిక శివరాత్రి బ్రహ్మోత్సవములు చతురాహ్నిక దీక్షతో అంగరంగ మహావైభవంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో మొదటిరోజు బిల్వయాత్ర, ధ్వజారోహనము, అఖండ దీపస్థాపన,



వాస్తు,యోగిని క్షేత్రపాల, నవగ్రహ, సర్వతోభద్ర మంటపారాధనలు, ప్రధానకలశ స్థాపన, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వార్చన, మహానివేదన, మంగళ హారతి, మంత్రపుష్పములు నిర్వహించామని ఆలయ ప్రధానార్చకులు కాసోజు రాజేశ్వరాచార్యులు తెలుపారు. కార్యక్రమాన్ని ఆలయ ఛైర్మెన్ కొత్త కరుణాకర్ రెడ్డి, గ్రామసర్పంచ్ కొత్త దీపక్ రెడ్డి అఖండ దిపారాదనతో ప్రారంభించారు. ఈ బ్రహ్మోత్సవాలలో చిన్నిపెల్లి శ్రీనివాస్, వనమాల చంద్రశేఖర్, మాశెట్టి వెంకన్న, టి.వి. రాజు, రాజయ్యగౌడ్, చైతన్య, శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు.



హుజురాబాద్ మండలము చిన్న పాపయ్య పల్లి లో పోలియో రహిత సమాజంకై పల్స్ పోలియో ఇంటింటి సర్వేలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్ ఎజ్జు రజిత, ఆశా వర్కర్ తనుగుల సునీతలు


**FORM IV**

Statement about ownership and other particulars about newspaper to be published in the first issue every year after the last day of February.

| | |
|---|---|
| 1. Place of publication : | JAGTIAL |
| ADDRESS | 6-6-206, PADMA NAGAR, JAGTIAL 505327 |
| 2. Periodicity of its publication : | DAILY |
| 3. Printer's Name : | V. NARSINGAM |
| Nationality : | INDIAN |
| Address : | 6-6-206, PADMA NAGAR, JAGTIAL 505327 |
| 4. Publisher's Name : | V. NARSINGAM |
| Nationality : | INDIAN |
| Address : | 6-6-206, PADMA NAGAR, JAGTIAL 505327 |
| 5. Editor's Name : | CH.V.PRABHAKAR RAO |
| Nationality : | INDIAN |
| Address : | 6-6-206, PADMA NAGAR, |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or share holders holding More than one per cent of the total capital. | CH.V.PRABHAKAR RAO |

**I, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.**

Sd/-

Date : 01-03-2022 Signature of Publisher

ఉక్రెయిన్‌లో భారతీయుల కొంప ముంచుతున్న

# భారత్ తటస్థ వైఖరి

రష్యా–ఉక్రెయిన్ వ్యవహారంలో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ముందు ఇంతకన్నా దారి లేదనే చెప్పాలి. శాంతిని ఉపదేశించి.. యుద్ధం వీడి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. భారత్కోరినా పుతిన్ వెనక్కి తగ్గలేదు. ప్రపంచం యావత్తూకోరినా పుతిన్ వెనక్కు తగ్గేలా లేరు. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న పెద్దగా ప్రభావం ఉండదని గమనించాలి. భారత్ వైఖరిని తప్పుపడుతున్న వారు ఇంతకన్నాఏం చేయగలరో చెప్పాలి. ఉక్రెయిన్‌పై దాడి జరిగిన దరిమిలా ఇప్పటి వరకు ప్రపంచదేశాలు ఏమిచేయలేక పోయాయి. తమను ఒంటరిగా వదిలేశారిన ఉక్కెయిన్ అధ్యక్షుడే వాపోయాడు. అయితే, భారత్ తటస్థ వైఖరి పట్ల పాశ్చాత్య దేశాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాల నేపథ్యంలో యుద్ధం జరగకుండా ఆపగలదని ఉక్రెయిన్ భావిస్తున్నా..అదంతా భ్రమేనని భావించాలి. ఎందుకంటే రష్యా అధ్యక్షుడు పుతిన్ తీసుకున్న నిర్ణయాన్ని ఆపడం ఎవరి తరమూకాదు. ఇప్పుడు ప్రపంచమంతా వ్యతిరేకిస్తేన్నా ఆయన దాడులను ఆపడంలేదు. భారత్ తటస్థంగా ఉండిపోవడంతో పాశ్చాత్య దేశాలు ఆగ్రహంగా ఉన్నాయి. అయితే రష్యాకువ్యతిరేకంగా ఉన్నావచ్చే ఉపయోగం కూడా ఉండదు. ఉక్రెయిన్ సమస్యపై భారతదేశం సందిగ్ధత ఇలాగే కొనసాగితే, అది అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలతో అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక సంబంధాలను ప్రమాదంలో పడేస్తుందని కొందరి వాదనగా ఉంది. . సరిహద్దుల్లో చైనా ఆగడాలను ఎదుర్కొవడం భారత్‌కు కష్టతరం అవుఉందని కొందరు అంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్‌తో పాటు పాశ్చాత్య దేశాల మద్దతు ఇండియాకు అవసరం. కానీ, ఇలా తటస్థంగా ఉంటే.. ఒకవేళ చైనా భారత్‌పై దాడి చేసిన్లటైతే ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టడం కష్టమవు తుందని కొందరి వాదనగా ఉంది. అయితే ఈ రెండు సమస్యల తీవ్రత వేరు. బలమైన దేశాలైన ఆస్ట్రేలియా, జపాన్ రెండూ పుతిన్ చర్యను తీవ్రంగా వ్యతిరేకించి.. అమెరికా పంచన చేరాయి. భారత్ మాత్రం ఇప్పటికీ మౌనంగా ఉంటూ ఒంటరిగా మిగిలిపోయింది. 1962 దక్షిణ టిబెట్‌ను విముక్తి కల్పించే నెపంతో చైనా ఇండియాపై మెరుపుదాడికి పాల్పడింది. అలాంటి దాడినే అరుణాచల్ ప్రదేశ్‌పై చేస్తే ఇండియా పరిస్థితి వేరుగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉక్రెయిన్‌పై పుతిన్ చర్యలను భారత్ ఖండించకపోతే.. చైనా విషయంలో ప్రపంచ మద్దతు పొందడం కష్టతరం అవుతుందన్ని మరికొందరి వాదనగా ఉంది. ఇప్పటికే హిమాలయాల్లో చైనా అలజడి మరింత పెరిగింది. విస్తృతమైన సైనిక విన్యాసాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నా..రష్యాను నిలువరించే వక్తి భారత్‌కు లేదని తెలుసుకోవాలి. అమెరికా తదితరయూరప్ దేశాలకే పుతిన్ లొంగడం లేదు. ప్రస్తుత సంక్షోభ సమయంలో రష్యాకు మద్ధతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న దేశాలన్నింటికీ అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తీవ్రంగా హెచ్చరించారు. తగిన మూల్యం చెల్లించుకుంటారంటూ వారింగ్ ఇచ్చారు. ఇక రష్యాకు వ్యతిరేకంగా పాశ్చాత్య దేశాలు భారీ ఎత్తున ఆంక్షలు విధించాయి. నాటోలో చేరాలనే ఉక్రెయిన్ సంకల్పం.. పుతిన్‌ను కలవర పెట్టింది. ఆ భయం కారణంగానే పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించారు. సైనిక దాడిని ప్రారంభించడానికి ముందు ఉక్రెయిన్ ప్రత్యేక జాతీయత వాదనను పుతిన్ తిరస్కరించారు. రష్యా భద్రతను దాడికి కారణంగా చూపారు. ఈ కారణం భారత్‌కు కొంత ఊరటగానే చెప్పవచ్చు. ఎవరి భద్రతా



కారణాలు వారికి ఉంటాయి. భద్రతా పరమైన సమస్యల పరిష్కారం లో కల్పించుకోవడం అనేది అతి అవుతుందని భారత్ వాదించే అవకాశం ఉంది. అయితే, పుతిన్ ఉక్రెయిన్‌పై దాడి చేయడం ద్వారా ప్రమాదంలో పడ్డారు. రష్యా తీరు యావత్ ప్రపంచాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తోంది. ఫలితంగా.. రష్యాను చాలా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ యుద్ధ ప్రభావం భారత్‌పైనా ఉన్నప్పటికీ.. రష్యాను వ్యతిరేకించడం అనేది కష్టమైన పనే అని చెప్పాలి. ఎందుకంటే రష్యాతో భారత్‌కు కొన్ని దశబ్దాలుగా మంచి స్నేహ బంధం ఉంది. ఇకపోతే రేపు ఇదే ధోరణిలో చైనా తైవాన్‌పై దాడికి దిగితే భఆరత్ ఆక్రమిత కాశ్మీర్‌లో అడుగు పెట్టడానికి అవకావం వస్తుంది. కాబట్టి రష్యా విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం ఓ రకంగగా మంచిదనే చెప్పాలి. అలాగే మిన్నకుండా ఉండలేదు. పుతిన్‌తో మాట్లాడిన భారత ప్రధాని మోడీ కాల్పుల విరమణ ప్రతిపాదనను చేశారు. ఇప్పటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను దాదాపుగా తమ ఆధీనంలోకి తీసుకున్న రష్యన్ బలగాలు.. ఇప్పు మరో నగరంపైపు దూసుకెళ్తున్నారు. రష్యా మెరుపుదాడులతో ఉక్రెయిన్ అతలాకుతలం అవుతోంది. ఈ నేపథ్యంలో ఇతర దేశాల సాయం కోరుతోంది ఉక్రెయిన్. ఆదేశ అధ్యక్షుడు ప్రపంచ దేశాలకు ఫోన్ చేసి మరీ సాయం అర్థిస్తున్నారు. అండగా నిలవాలని కోరుతున్నారు. ఇకపోతే.. రష్యా దాడుల నేపథ్యంలో భారత్ బాధ్యత మరింత పెరిగిందనే చెప్పాలి. రష్యాను నిలువరించగల శక్తి ఒక్క భారత్‌కే ఉందని ఉక్రెయిన్ భావిస్తోంది. అందుకే తమకు అండగా నిలవాలని, యుద్ధం ఆపేలా రష్యాకు సూచించాలని ఉక్రెయిన్ ప్రభుత్వం అర్థించింది. అందుకే

తక్షణమే యుద్ధాన్ని విరమించి, దౌత్యపరమైన చర్చలు జరపాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్‌లో విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ రష్యా ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. పైగా.. దేశ భద్రతా కారణాల రీత్యా ఈ చర్యలు తప్పుడం లేదని, దీనిని ఇతర దేశాలు అర్థం చేసుకోవాలని పుతిన్ కోరారు. అంటే భారత్ తన ప్రయత్నాలు తాను చేస్తూనే సంబంధాలు దెబ్బతినకుండా చూసుకుంటున్నది గమనించాలి. అందుకే ఈ యుద్ధంపై తాము తటస్థ వైఖరిని అవలంభిస్తున్నామని భారత ప్రభుత్వం ప్రకటించింది. చివరికి ఐక్యరాజ్య సమితిలో రష్యాకు వ్యతిరేకంగా జరిగిన సమావేశానికి కూడా దూరంగా ఉండిపోయింది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# వీధి అరుగు బడి

చాలా మంది పిల్లలను తల్లిదండ్రులు సర్కారు బడికి పంపిస్తే, రాజు ను వారి తాతయ్య రాములు సారు బడిలో చేర్పించాడు. ' రాములు సార్ బడి ' అంటే చుట్టు పక్కల ఊర్లందరికీ అభిమానం. కారణం ఆ బడిలో చదువుకున్న వారు ప్రభుత్వ పాఠశాలలో ముందంజలో ఉండటం. సార్ పేరు రాములు. ఆయన పేరు మీదే బడి. ఆయనకు చదువుకునే రోజుల్లోనే పోలియో వచ్చి రెండు చేతులు, రెండు కాళ్ళు పడిపోయాయి. ఎలాగోలా కొద్దిగా చదువుకొని బడి పెట్టాడు. దానికి ప్రభుత్వ గుర్తింపు లేదు. కానీ చాలామంది తమ పిల్లల్ని మూడు, నాలుగు తరగతుల వరకైనా ఈ బడిలో చదివించి తిరిగి సర్కారు బడికి పంపించడం ఆనవాయితీగా ఉండేది.



బడి అంటే అది సారు ఇల్లే. ఎత్తయిన ఇంటి అరుగుపై కూర్చొని సారు పాఠాలు చెప్పేవాడు. సారు అవలంభించిన విద్యా విధానమే గమ్మత్తుగా ఉండేది. బడికి తప్పనిసరి వేళలంటూ ఉండేవి కావు. ఉదయం పూట ఎవరికి వారే వచ్చి ఎక్కాలు రాసి అప్పగించాలి. సీనియర్ విద్యార్థులకు రాములు సారు రాని ఎక్కాలు పెట్టించే వాడు. మధ్యాహ్నం పూట పాఠాలు చెబుతూ చదివిన పాఠాలను అప్ప చెప్పించేవాడు. అయితే అందరికీ సమాన తరగతులు ఉండేవి కావు.

అలాగే ఒక సంవత్సరంలో రెండు తరగతులు పూర్తి చేసిన విద్యార్థులు కూడా ఉన్నారు. నిజానికి ఆయా విద్యార్థులు కొత్త తరగతిలోకి ప్రవేశించగానే కొత్త పుస్తకాలు కొనుక్కుని కొబ్బరికాయ తెచ్చి కొట్టి ప్రారంభించడం సంప్రదాయం. సంవత్సరం పొడవునా కొబ్బరికాయలు కొడుతూనే ఉండేవాళ్లు. సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు తెలుగు అక్షరాలు,గుణింతాలు, అంకెలు ,ఎక్కాలు చదివించేవారు. చదువురాని విద్యార్థులకు కఠిన శిక్షలుండేవి. కోదండం కూడా వేయించేవారు.

బడికి రాని విద్యార్థులను వేరే పిల్లల్ని ఇంటికి పంపించి మరీ బడికి రప్పించేవారు. ప్రతి రోజు సాయంత్రం కథలు,రామాయణం, మహాభారతాలను సీరియళ్ళలాగా సాగదీసి ఎంతో ఆసక్తిగా కల్పిత కథలను జోడించి చెప్పేవారు. ఎప్పుడెప్పుడు సాయంత్రం అవుతుందా అని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే వాళ్ళు.

బడిలో గడియారం ఉండేది కాదు. గోడ నీడను చూసి సమయాన్ని విద్యార్థులను అంచనావేసి లఘు ,భోజన విరామాలకు పంపేవారు. నగదు రూపంగా ఫీజు తీసుకోవడం చాలా తక్కువ. ఒక రకంగా వస్తు మార్పిడి విద్యావిధానం ఉండేది. విద్యార్థులు ఫీజుకు బదులుగా ధాన్యం, పశువులు, మేకలు,కుండలు, కుర్చీలు తమ కులవృత్తులను బట్టి సారుకు తెచ్చి ఇచ్చేవారు. ఇక రాత్రివేళల్లో కూడా బడి నడిచేది. పశువుల కాపర్లు,చదవలేని వారు రాత్రిపూట సారు ఇంట్లోనే ఉండి చదువుకునే వారు. ఉదయం లేచి ఎవరి పనులకు వారు వెళ్ళేవారు. ఇలా నిరంతరం పద్యాలతో ,పాఠాలతో ఆ వీధి మారు మోగేది.

రాములు సారు గురించి ప్రత్యేకించి చెప్పవలసింది సారు బండి. ముప్పావు ఎత్తులో వుండే రెండు చక్రాల బండి. సారు మాత్రం కూర్చోవడానికి సరిపోయే చిన్న బండి. ఆ బండి లాగడానికి చకోర పక్షుల్లా ఎందరో విద్యార్థులు ఎదురు చూసే వాళ్ళు. సీనియర్ విద్యార్థులకే ఆ భాగ్యం దక్కిందని జూనియర్లు విచారించేవాళ్లు. ఆ బండికి ముందు ఇద్దరు వెనుక ఇద్దరు రెండు పక్కల చెరొకరు మొత్తం ఆరుగురు విద్యార్థులతో సార్ బండిపై ఊళ్లోకి వెళ్ళేవారు. చెరువులోకి వెళ్ళి స్నానం చేసి రావడానికి ,రైతుల పొలం దగ్గరికెళ్ళి కూరగాయలు తీసుకురావడానికి ,రాత్రిళ్లు వీధి భాగోతాలు చూడడానికి వీలైతే చుట్టుపక్కల ఊర్లకు ఆయన చక్రాల బండీపై వెళ్ళేవారు. ఆ బండిని లాగడానికి ' సాయిరి ' కూడ వేసి మరో ఇద్దరికి అవకాశం కల్పించేవారు.

అక్కడ చదివిన చదువుకు గుర్తింపు ఇవ్వమని సర్కారు బడి టీచర్లు ఎంత బెదిరించినా గ్రామస్థులు తమ పిల్లల్ని ఈ బడిలో చేర్పించడం మానలేదు. సర్కారు బడిలోని తరగతి టాపర్లు అందరూ రాములు సారు బడికి పూర్వ విద్యార్థులే.

రాజు రెండేళ్లు అక్కడ చదివి మూడవ తరగతిలో సర్కారు బడిలో చేరాడు. మొదట్లో కొందరు విద్యార్థులు రాములు సారు బడి నుండి వచ్చాడు అని ఎగతాళి చేసారు. రాజు ఏమాత్రం బాధపడలేదు. రాములు సారు నేర్పిన పాఠాలు,చెప్పిన నీతి కథలు రాజు ఆత్మవిశ్వాసం చెక్కు చెదరకుండా చేసాయి. శ్రద్ధగా చదువుతూ ఉపాధ్యాయులకు అభిమాన విద్యార్థిగా మారాడు. తరగతిలోనే మొదటి స్థానం తెచ్చుకున్నాడు. రెండు సంవత్సరాల్లో ఉత్తమ విద్యార్థి పురస్కారం పొందాడు. ఆ రోజు నుండి రాములు సారు బడిని ఎగతాళి చేసిన వారు సైతం రాములు సారుని అభిమానించడం మొదలుపెట్టారు.

దుర్గమ్ భైతి
గ్రామునిపట్ల, సిద్దిపేట జిల్లా–9959007914

# ఉక్రెయిన్ యుద్ధంతో చమురు వదులుతోంది

## శ్రీలంకలో భారీగా పెరిగినపెట్రో ధరలు

కొలంబో,ఫిబ్రవరి28 : రష్యా–ఉక్రెయిన్‌లో యుద్ధ వాతావరణ ఉద్రిక్తతల ప్రభావం... అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలపై



పడింది. శ్రీలంకలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. శ్రీలంకలోని చమురు సంస్థలు పెట్రోల్‌పై రూ.20, డీజిల్ రూ.15లను ఒక్కసారిగా పెంచేశాయి. దీంతో అక్కడ లీటర్ పెట్రోల్ ధర రూ. 204 కు చేరగా.. లీటర్ డీజిల్ ధర రూ. 139కి పెరిగింది. ఉక్రెయిన్–రష్యా సంక్షోభం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపుతోంది. యుద్ధం ప్రారంభమైన రోజునే దీని ప్రభావం ముడి చమురు ఎగుమతులపై పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారు. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్న శ్రీలంకకు రష్యా యుద్ధం తీవ్రసమస్యగా మారింది. శ్రీలంక ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ దేశంలో ఆహార, ఆర్థిక సంక్షోభం నెలకొంది. విదేశీ మారక నిల్వలను ఆదాచేసుకునే క్రమంలో దిగుమతులపై నిషేధం విధించింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. బ్లాక్ మార్కెట్‌లో బియ్యం, చక్కెర, ఉల్లిపాయలు సహా నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. వీటికి తోడు గతేడాది అక్టోబర్‌లో వంట గ్యాస్ ధర సిలిండర్ రూ. 2,657 కు చేరి రికార్డు సృష్టించింది. తాజాగా కరెంట్ కోతలు సైతం విధించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ప్రాచీన శిల్పకళకు ప్రతిరూపం ధర్మపురి శివాలయం..

## శివరాత్రికి ముస్తాబైన రామలింగేశ్వరాలయం...

భారత దేశ ప్రాచీన సంస్కృతీ సభ్యతలకు నిలయంగా సనాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా, వేదవేదాంగ శాస్త్రాగమ, నృత్య గీత నాట్యాది సకల కళలయందు నిష్ణాతులైన ధార్మిక కార్యాదరణాసక్తులైన ప్రజానీకంతో, మరెచ్చటా కానరానన్ని ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్న పలు దేవాలయాల సముదాయం కలిగి, రాష్ట్రంలో సుప్రసిద్ధ ప్రాచీన పవిత్ర గోదావరి తీరస్థ తీర్థంగా, పుణ్య క్షేత్రంగా మిగుల ప్రాచుర్యం పొందింది నాటి అవిభక్త కరీంనగర్, నేటి నూతన జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రం. శ్రీలక్ష్మీనరసింహ, శ్రీరామలింగేశ్వరస్వాముల దేవాలయాలు,





మసీదూ పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి సాక్షీ భూతంగా నిలిచియుంచీ క్షేత్రరాజం. గంభీర గౌతమీనది తీరాన వెలసి, అలనాటి శిల్పకళా చాతుర్యానికి ప్రతిబింబమై పౌరాణిక ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని దక్షిణ కాశిగా పేరెన్నిక గనుటకు మూలకారణమైనది ఈ క్షేత్రం లోని శ్రీరామచంద్ర స్థాపిత శ్రీరామలింగేశ్వరాలయం. భృగు మహర్షి త్రిమూర్తులను పరీక్షించిన నేపథ్యంలో, కైలాస మేగిన సందర్భంలో, నిత్యానందంలో మునిగి తేలుతూ, ఆ మహర్షి రాకను గమనింపని పార్వతీ పరమేశ్వరులను గాంచిన భృగు మహర్షి, శివుడు లింగరూపులో ఉంటూ, ఎవరిచేత పూజింపబ డకుండునట్లు శాపమిచ్చెనని పురాణాలు విశదీకరిస్తున్నాయి. తన శాప విముక్తి పరమ శివుడు, మహా విష్ణువును గురించి ఘోర తపస్సు చేయగా రామావతారంలో, ధర్మపురి క్షేత్రంలో స్వయంగా తాను లింగాన్ని ప్రతిష్టించి, పూజించి శాప నిమోచనం కలిగించ గలనని మహా విష్ణువు వరమిచ్చినట్లు స్థానిక పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి.

రామావతారంలో దశరథుని ఆజ్ఞానుసారం వనవాస దీక్షలో, దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి క్షేత్రానికి ఏతెంచిన శ్రీరాముడు అలనాటికే వెలసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఈశాన్యాన, సైకత (జసుల) లింగాన్ని ప్రతిష్ఠ చేసినట్లు, శ్రీరామునిచే స్థాపించ బడినందున శ్రీరామలింగేశ్వరుడని నామాండితుడై నట్లు స్థల పురాణం స్పష్టం చేస్తున్నది. ఆరవ శతాబ్దంలో స్థాపించబడి, ఎనిమిదవ శతాబ్దాంతం వరకూ వర్ధిల్లిన చాకుక్య రాజుల ప్రాభవంలో పునర్మించ బడిన రామేశ్వరాలయంలోని గణేశ విగ్రహములు అలనాటి శిల్పకళకు అద్దం పడుతున్నాయి. క్రీ.శ.973 నుండి 1140 వరకు పాలించిన కల్యాం చాళుక్యుల వంశానికి చెందిన విక్రమార్క బిరుదాంకితుడుగు ఆరవ విక్రముని (1076–1126) నాటి శిలాశాసనం ఈ ఆలయంలో ఉంది. ఇందులో ఈ చాళుక్యరాజు పరమేశ్వర, రణ రంగభైరవ, మార్వల భైరవ, ఆయత గంధ వారణ, విక్రమాదిత్య బిరుదులతో ప్రశంసింప బడినాడు. శాలివాహన శకం 1168 పరాభవ నామ సంవత్సర కాలం నాటి కాకతి గణపతి దేవుని శిలాశాసనం రామేశ్వరాలయంలో పూర్వపు చాళుక్య స్థంభం పైనే చెక్కబడి ఉంది. గణపతి దేవుడు ఇచటి రామేశ్వర, చండికల అంగరంగ వైభోగములకు గావించిన కొన్ని దానములు శాసనములలో పేర్కొనబడినవి. చాళుక్య శైలిలో బొజ్జ ఎత్తుగా నుండి, సహజమైన ఏనుగు తలను కలిగి, మానవ రూపంలేని గణపతి విగ్రహం ఆలయ సముదాయంలో నుంది.

శివాలయ శిఖర నిర్మాణంలో చాళుక్య శైలి ఉంది. శిఖరం చాపాకృతిని పోలి. కిందనుండి పైకి ఎక్కుపెట్టిన విల్లులా ఉంది. శిఖర సౌందర్యానికి పైన ఆమలకములు వృత్తకారంలో చుట్టూరా కలిగి, ఆంతకుపైన కలశం, తూర్పున శుక నాసం ఉన్నాయి. శుక నాసం చిలుక ముక్కు లాగ ముందుకు పొడుచుకు వచ్చిన గూడు, శిఖర నిర్మాణం ఉత్కళ శైలిలో, లింగరాజ స్వామి ఆలయం (భువనేశ్వర్) దేవాలయ శఖరాకృతిని పోలి ఉంది. ప్రవేశ మంటపం తర్వాత దూరంగా గర్భాలయంలో మొదట ముఖ మంటపం ఉండి. మధ్యన గల రంగ శిల ప్రాచీనంగా నర్తకీమణుల వేదిక, నేడు అది వల్ల బండ.తర్వాత చీకటిగా.నుండే అంత రాళం, అపైన గర్భ గృహం. అందు శ్రీరామచంద్ర స్థాపిత సైకత (జముక) లింగం, ముఖ మంటపము, ప్రవేశ మంటపము, గర్భ గృహములు, ఆలయ ప్రాంగణంలో దాటితే శివుని దర్శనం. అలయ ప్రాంగణంలో మూడు ద్వారాలకు అభిముఖంగా నల్లరాతితో నిర్మించిన ఆభరణాలు అధికంగా గల, పీఠంపై ఉబ్బెత్తు హారాలు గలిగి, కాకతీయ ఆలయాలలోవలె శిలాకృతులు, జిలుగు నగిశీలు, మెడలో గంటలు, మువ్వల పట్టి, మెడ పట్టెడలు, గంగడోలు, వంపు తిరిగిన మెడ, వృహణాలతో నందులు ఉన్నాయి. పైకప్పుపై అపురూపాలైన ఏక ముఖ ద్వి దేహ నందులు నాలుగు మూలల ఉండేవి. సాలహార పునర్నిర్మాణ సమయంలో కూల్చి వేయడం జరిగింది. దేవాలయం కప్పుకన్నా ఎ త్తుగా, నిటారుగా 15ఆడుగుల ఎత్తు ఉన్న ధ్వజ స్థంభం (విజయ స్థంభం) ఉంది. శివాలయ ఈశాన్య భాగాన గణపతికి ప్రత్యేక గుడి ఉంది. ఇది కూర్చొని ఉన్న భారీ విగ్రహం. చాళుక్యుల కాలం నాటి విగ్రహానికి కుడి చేతులో గద ఉంది, నాగభంధం కలదు .ఎడమ చేతిలో గండ్రగొడ్డలి వంటి ఆయుధం, ఎడమ కింది చేతిలో మోదకాలు (ఉండ్రాళ్ళు) ఉన్నాయి. చెవులు చేటంత విశాలంగా ఉన్నాయి. రెండు వీర గల్లుల శిల్పాలున్నాయి.

పదాతిదళపు వీరుడు శత్రువులను చీల్చి చెండాడు తున్న దృశ్యం, ప్రాంగణం బయట నాగిని విగ్రహముంది. పైన నాగుల ఐదు పడగలతో కింద స్త్రీమూర్తి, చివర తోక, లేకుండా ఉంది. ఎనిమిది చేతుల మహిషాసుర మర్ధిని విగ్రహం ఉంది. అలాగే అపురూపాలైన బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ లేదా వరాహ పురాణంలో చెప్పబడిన యోగీశ్వరి ఆదిగా సప్తమాతృకల విగ్రహాలున్నాయి. ఓకే పీఠంపై చతురస్రాకార శిల్పమిది. ఇరు పార్శ్వా లలో గణపతి వీర భద్రుని విగ్రహాలు ఉన్నాయి. ప్రధాన దైవత లింగం కాక, ముఖ మంటపంలో వాయవ్యాన కాశీ విశ్వనాథుడు పేరుతో పూజలందుకునే 4 అడుగుల ఎత్తుగల లింగం ఉంది. దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి గోదావరిలో స్నానమాచరించి, శివ పూజ చేసేందుకు, హనుమంతుని లింగం తెమ్మని కాశీకి పంపగా, ప్రతి ప్రతిష్టించే సమయానికి ఆంజనేయుడు రాని స్థితిలో, సైకత లింగ ప్రతిష్ట గావించారని, ఆలస్యంగా ఏతెంచిన హనుమ సేవలు వ్యర్థం కాకుండా, హనుమల్లింగాన్ని ప్రతిష్ఠచేసి, ఆ లింగాన్ని పూజించాకే, గర్యాలయంలోకి వెళ్ళేలా నియమం శ్రీరాముడు ఏర్పరచారని స్థల పురాణం స్పష్ట పరుస్తున్నది. ఆలయంలో 13వ శతాబ్ధం కాలంనాటి చండిక విగ్రహం కలదు.

ఈ విగ్రహంలో అమ్మవారు చక్రస్తని, త్రిశూల, ఖడ్గహస్త, మకుట ధారిణి, చతుర్భుజ, శూల ధారిణిగా ఉంది. కాశీ విశ్వనాథుని పక్కన ప్రాచీన పార్వతీదేవి శిల్పం, మహిషాసుర మర్ధిని, షణ్ముఖుడు (కుమార స్వామి), ఉమా మహేశ్వరులు విడివిడిగా నల్ల శిలపై మలచబడి ఉన్నాయి. ఆలయంలో విక్రమాదిత్యుని, గణపతి దేవుని, ప్రధాన ద్వార కడప ముందర, బంకుళ్ళలో, దక్షిణ ప్రవేశ ద్వార స్థంభం, నైరుతి దిశలో ప్రహారీగోడ బాహ్యాది ఆరు శాస నాలున్నాయి. చుట్టూ రథం తిరిగేంత ప్రాంగణం, 10 అడుగుల ప్రహారీ కలిగి ఉన్నదీ ఆలయం. చారిత్రిక నేపథ్యం ప్రకారం, క్రీ.శ.1309లో ఢిల్లీనేలిన అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాపూర్, ఇందూరు (నిజామాబాద్ ) మీదుగా ధర్మపురి మార్గంలో కాకతీయుల పైకి దండెత్తి వెళ్ళిన సమయంలో క్షేత్రంలోని రామేశ్వర, నృసింహాలయాలు ధ్వంసం చేయబడినవి. క్రీ.శ.1332–1367 మధ్యకాలంలో తెలంగాణా లోని వెలమ వీరుల సాయంతో, ముస్లింల నుండి దాస్య విముక్తి కలిగించిన ముసునూరి కాపయా మాత్యుని పాలనా కాలంలో, పరమహంస పరి వ్రాజకాచార్య నారాయణాశ్రమ స్వామి ఉభయ దేవాలయాలకు చేయూతనిచ్చి తిరిగి అర్చనాదులకై కట్టుదిట్టం చేశారు. అబుల్ హసన్ తానాషా(1674–1687) మంత్రియగు మాదోభా నూజీ సూర్యప్రకాశ రావు మజుందార్ (మాదన్న మంత్రి) ఉభయ ఆలయాల అర్చనకు సహకరించారు.

నాటినుండి స్థానిక దాతలైన విప్రవరుల, ఆర్యవైశ్యుల, భక్తుల సహకారంతో పూజా నైవేద్యాది విధివిదాన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగిస్తూ, కొంతకాలం క్రితం దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకో బడింది. ఫలితంగా లక్ష్మీనరసింహ దేవస్థానంలో అంతర్భాగమైంది. వివిధ ధర్మకర్తల మండలుల కృషితో, దాతల చేయూ తతో నిధులను ప్రోగుచేసుకుని ముఖ్యమంత్రి సర్వశ్రేయో నిధి ద్వారా ప్రత్యేక నిధులు పొంది దేవాలయ పునరుద్ధరణ, సాలహార నిర్మాణం, అమ్మవారు, నంది, కలష, నవగ్రహ విగ్రహ ప్రతిష్టలు పూర్తి చేసుకుని , శృంగేరి శంకరాచార్య బహూకృత ఆదిశంకర, శారదామాత మూర్తులను ఆలయంలో ప్రతిష్టించడం జరిగింది. శివరాత్రి, శివ కళ్యాణం, రథోత్సవం, గణపతి నవగ్రహ పూజలు, శంకర జయంతి, శరన్నవరాత్రుల ఉత్సవాలను, నరసింహ స్వామివారల బ్రహ్మోత్సవ వేడుకలలో అంత ర్ఘాగంగా ఉత్సవాలను ఈ ఆలయంలో ఏడా సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథం, ప్రవీణ్ కుమార్, సిబ్బంది, ఏర్పాట్లు చేశారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## భక్తుల పెన్నిధి..! శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి సన్నిధి..!!

### అటవీ ప్రాంతంలో వెలిసిన భక్తుల పెన్నిధి..!

### శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి సన్నిధి..!!

### ప్రతి సం పెరుగుతున్న భక్తులు-గ్రామస్తుల చొరవతో అభివృద్ధి

(వంశీ, మానాల, మంటలు విలేఖరి)

లయకారుడు.. గరళ కంఠేశ్వరుడు.. ప్రళయ రుద్రుడు.. శివుడు..!ఓం నమః శివాయ అనే మంత్రం సృష్టికి మూలాధారం.. లోకకల్యాణానికి ఆధారం.. నాగ భూషణుడి దయలేనిది మనుగడ లేదు.. శరణం అంటే చాలు అభయమిచ్చే బోళా శంకరుడు.. శివయ్యను నిండార కొలుచుకునే పండుగే మహాశివరాత్రి.. మంగళవారం రుద్రంగి మండలకేంద్రం తో పాటు ఉమ్మడి మానాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరుగనున్నాయి.. రుద్రాభిషేకాలు, బిల్వార్చనలతో స్తుతించేందుకు భక్తజనం సన్నద్ధమయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని అర్చకులు ప్రత్యేక పూజలు చేయనున్నారు.



- ఆలయం చరిత్ర

శ్రీ భవానిశంభు లింగేశ్వర దేవాలయం రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లోని మానాల గ్రామంలో అత్యంత ప్రసిద్ధి చెందిన అతిపురతన ఆలయాలలో ఒకటి. ఈ ఆలయం చాలా పురాతనమైంది. వేల సంవత్సరాలక్రితం టిది అని గ్రామస్తులు తెలుపుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పది ఏళ్ల క్రితం గ్రామస్తులు అందరూ కలిసి ఇ నూతన ఆలయాన్ని సుమారు 90 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నిర్మాణం చేపట్టారు. ప్రతి ఏటా సుమారుగా 15 నుంచి 20 కింటాలు అన్నదానం కార్యక్రమం చేపడతారు. చుట్టుపక్కల ఉన్న గిరిజన తండా లతోపాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి శివరాత్రి రోజు స్వామి వారిని దర్శించుకుంటారు.

మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమలు

01-03-2022 మంగళవారం రోజున జ్యోతి ప్రజ్వలన, మహాగణపతి పూజ,మహా రుద్రభిషేకం, వాహన పూజ, శివ స్వాముల గ్రామ ప్రదక్షణ, లింగోద్భవ సమయమున నిత్యపూజ, 02-03-2022 బుధవారం రోజున నిత్యపూజ, అన్నపూజ, జాలర్చన మంగళహారతి, జాతర ప్రారంభోత్సవం, శివ పార్వతుల కల్యాణ మహోత్సవం, పల్లకి సేవా, గ్రామ ప్రజలకు మహా ఆశీర్వాదం, అర్చన సన్నాహం,03-03-2022 గురువారం రోజున బద్దీపోచమ్మ పండుగ నిర్వహిస్తున్నామని అలయకమిటి తెలిపారు.

మర్రిపెల్లి చంద్రం గౌడ్ ( ఆలయ కమిటీ అధ్యక్షుడు)

జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు మర్రిపెల్లి చంద్రం తెలిపారు. భక్తులకు అన్నదానం తో పాటు, మినరల్ వాటర్



సదుపాయం ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

అల్లూరి మహేష్ ( ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు)

- శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి వారికి 41 రోజులు ప్రత్యేక పూజలతో పాటు, అభిషేకం తో స్వామి వారికి పూజలు అందించాము. ఈ ఏడాది శివ స్వాములు 150 పైగా మాలధారణ ధరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారని తెలిపారు.







## కేసీఆర్‌ను బొందపెట్టడం ఖాయం

### కేసీఆర్ అంటే ఏమిటో ప్రజలు తెలుసుకున్నారు

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

### కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి28: ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ లాంటి వ్యక్తులను ఎంత మందిని తెచ్చుకున్నా సీఎం కేసీఆర్ గెలవలేరని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ప్రశాంత్ కిషోర్, ప్రకాశ్‌రాజ్‌లను పెట్టుకుని కెసిఆర్ డ్రామాలు ఆడుతున్నాడని, కెసిఆర్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. కెసిఆర్‌ను బొందపెట్టడం ఖాయమని అన్నారు. హైదరాబాద్ నగరంలో డిజిటల్ సభ్యత్వ నమోదును ప్రారంభించిన సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కేసీఆర్ కుట్రలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ కుట్రలను మేధావులు ఆలోచించాలని సూచించారు. రాష్ట్రం కోసం అనేకమంది తెలంగాణ బిడ్డలు అమరులయ్యారని తెలిపారు. కేసీఆర్ ఏపీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వేలకోట్లు సంపాదించారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ 40 లక్షల సభ్యత్వం పొందిందని, 80 లక్షల ఓట్లు సంపాదిస్తే..90 సీట్లతో కాంగ్రెస్ పాలన వస్తుందని అన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్తా కృషి చేస్తే సోనియమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. అప్పుడు కోరుకున్న తెలంగాణ పాలన సాగుతుందన్నారు. కెసిఆర్‌కు రోజులు దదగ్గర పడ్డాయని, మరో 12 నెలల్లో కాంగ్రెస్ పాలన రాబోతోందని రేవంత్ అన్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికే పికెలు,ప్రకాశ్‌రాజులను వెంటేసుకుని తిరుగుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌ను బొందపెట్టడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది.. కేసీఆర్ గ్రాఫ్ పడిపోతోంది అందుకే పీకేను తెలంగాణకు తెచ్చుకున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి అన్నారు. 34లక్షల మెంబర్ షిప్‌తో తెలంగాణ కాంగ్రెస్ నంబర్ వన్‌గా నిలిచిందని అందరి శ్రమతో అది సాధ్యం అయిందన్నారు. రాష్ట్రంలో నల్గొండ పార్లమెంట్ 4లక్షల మెంబర్ షిప్‌తో ఫస్ట్ ప్లేస్ లో ఉందన్నారు. ట్రైబల్ ఏరియా ఎక్కువ ఉన్నచోట అంత సభ్యత్వం సాధ్యం అయిందన్నారు. మరి నగరంలో తక్కువ మెంబర్ షిప్ కావడం తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. అంబరుపేటలో కేవలం 1600 సభ్యత్వాలే అయ్యాయని చెప్పారు. అక్కడ కష్ట పడాలి..గట్టి నాయకులున్నా కూడా సికింద్రాబాద్‌లో మెంబర్ షిప్ ఆశించిన స్థాయిలో జరగడం లేదని చెప్పారు. బూత్ లెవల్లో బలపడితేనే వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలువబోతోందని స్పష్టం చేశారు. మెంబర్ షిప్ విషయంలో ఏఐసీసీ సీరియస్‌గా ఉందని అందరూ సీరియస్‌గా పనిచేయాలని గీతారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో గాడితప్పిన పాలన

ఖమ్మం,ఫిబ్రవరి28: కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో పాలన గాడి తప్పిందని, నిరుద్యోగులను పూర్తిగా వంచించారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఉద్యోగాల పేరుతో ప్రకటనలు తప్ప నియామకాలు జరపలేదన్నారు. మధిర నియోజకవర్గంలో చేపడుతున్న పాదయాత్ర రెండోరోజు విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ విత్తనాలు యథేచ్ఛగా రాజ్యమేలుతున్నాయి.. నకిలీ విధానాలను అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు. నకిలీ విత్తనాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. ప్రభుత్వ పాలసీలు దుర్మార్గంగా అన్యాయంగా ఉన్నాయి. పంటలు నష్టపోయిన రైతులకు పూర్తి నష్ట పరిహారం ఇవ్వాలి. అడ్డగోలు జీవోలు తీసుకుని వస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి ప్రభుత్వం విత్తనాలు ఇవ్వలేదని, దీనికి సీఎం కేసీఆరే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, రైతులకు క్రాఫ్ లోన్, పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ పాలసీ దుర్మార్గంగా ఉందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుల పేరుతో రూ.లక్షా 25 వేల కోట్లు మింగారని ఆరోపించారు. ఢిల్లీలో మోదీ, హైదరాబాద్‌లో కేసీఆర్ డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. 8 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో బ్జడెట్ మాత్రం లక్షల కోట్లు దాటుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. రాజస్థాన్ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ సిస్టం తీసుకుని వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఖమ్మం జిల్లా ప్రాజెక్ట్ లకు 1500 కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యేవి. కానీ రీడిజైన్ పేరుతో 25 వేల కోట్లకు పెంచారని విమర్శించారు. ప్రాజెక్ట్ డీపీఆర్ లను బయట పెట్టాలి. కేసీఆర్ చిట్టా వుందని పదే పదే బీజేపీ నేత బండి సంజయ్ అనడమే కానీ ఎందుకు బయట పెట్టడం లేదని విక్రమార్క ప్రశ్నించారు. ఎవరిని బ్లాక్ మెయిల్ చేయడానికి బెదిరింపులకు పాల్పడుతున్నారు. చిట్టా ఉంటే, ఎందుకు బయట పెట్టడం లేదు. మీరు బయట పెట్టకుండా అపుతున్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం లోని అన్ని మండలాల్లో పర్యటిస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను బయటపెడతానన్నారు. రాష్ట్రంలో 15 లక్షల కోట్ల అప్పు మిగిలింది.ఇంత డబ్బు సంపద సృష్టిస్తే సంపద ఎటు పోయింది. రాష్టంలో పరిపాలన గాడి తప్పిందన్నారు. 32 రోజుల పాటు, 506 కిలోమీటర్ల దూరం పాద యాత్ర చేస్తున్నారు. పీపుల్స్ మార్చ్ పేరిట ఈ పాద యాత్ర ప్రారంభం అయ్యింది. మొదటి రోజు పాదయాత్రను ముదిగొండ మండలం యడవెల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజలు చేసి శ్రీకారం చుట్టారు. కుటుంబ సమేతంగా దేవాలయంలో పూజలు చేసి అనంతరం యాత్రను చేపట్టారు. యడవెల్లి, మాధాపురం, కట్టకూర్, మేడేపల్లి, యడవెల్లి లక్ష్మీ పురంల మీదుగా ముదిగొండకు చేరుకుంది. పాదయాత్ర సందర్భంగా గ్రామ గ్రామాన మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

మొదటిపేజీ తరువాయి..

తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాజాతర కోసం భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. కలెక్టర్ కృష్ణభాస్కర్ పలుమార్లు



క్షేత్రస్థాయిలో పర్యటించారు. జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు యాత్రికుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్ట్యా మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలనే లక్ష్యంతో పనులను దాదాపుగా పూర్తి చేశారు. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. వివిధ ప్రాంతాలలో బాధ్యతలు కేటాయించారు. జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. తాత్కాలిక బస్టాండ్, బారికేడ్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేశారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నారు. మూడు రోజులపాటుశివార్చన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం గుడిచెరువు ప్రాంగణంలో వేదిక ఏర్పాటు చేసి అలంకరణ, లైటింగ్, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసారు. యాత్రికులు బస చేసే ప్రాంతాలలో మంచినీటి నల్లాలు, చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఆలయ పారిశుధ్య సిబ్బందితోపాటు తాత్కాలికంగా ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య కార్మికులను రప్పించింది. చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది.

పోలీసు అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. జాతర కోసం సుమారు రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. జాతర సమన్వయ కమిటీ అధ్యక్షుడు, కలెక్టర్ అనురాగ్ జయంతి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా యాత్రికుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. జాతరకు వచ్చిన ప్రతీ భక్తుడు ప్రశాంతంగా తిరిగి వెళ్లడంతోపాటు, గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలనే లక్ష్యంతో పనులను పూర్తి చేశారు. ఆలయ అధికారులతోపాటు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, సెస్, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, అగ్నిమాపక విభాగం తదితర ముఖ్య శాఖల అధికారులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఇబ్బంది లేకుండా జరగడానికి వీలుగా ప్రత్యేక అధికారులను నియమించి ప్రాంతాలు, అంశాల వారీగా బాధ్యతలు కేటాయించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ , ఆలయ ఈవో రమాదేవి నేతృత్వంలో ఆలయ ఇంజనీరింగ్ విభాగంతో పాటు వివిధ విభాగాల అధికారులు తమ పరిధిలోని ఏర్పాట్లు పర్యవేక్షించారు. యాత్రికులకు వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతరకు వచ్చే భక్తులకు సమాచారం తెలియడానికి వీలుగా పట్టణంలో పలు చోట్ల జాతర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు, చిత్రాలతో కూడిన మ్యాపుల ప్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. క్యూలైన్లు, ఆర్జిత సేవలు, ప్రసాదాల కౌంటర్ల దారి తెలుపుతూ బోర్డులు పెట్టారు. గుడి చెరువులో శివార్చన సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ కోసం భారీ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు క్యూలైన్లలో అందించడానికి వీలుగా 1.50 లక్షలతో మంచినీళ్ల ప్యాకెట్లు కొనుగోలు చేశారు. మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేములవాడకు చేరుకోవడానికి వీలుగా ఆర్టీసీ సంస్థ హైదరాబాద్, వరంగల్, నర్సంపేట, కోరుట్ల మెట్‌పల్లి, ఆర్మూర్,

## శివరాత్రి జాతరకు ప్రత్యేకంగా వేములవాడ

# ముస్తాబు

నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కొండగట్టు తదితర ప్రాంతాల నుండి మూడు రోజులపాటు 770 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. ఆలయ ప్రధాన ద్వారంతో పాటు భక్తులు బస చేసే బహిరంగ ప్రదేశాలలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. అనుభవజ్ఞులైన వైద్యులతోపాటు 189 మంది ఆరోగ్య సిబ్బంది మూడు రోజులు 24 గంటల పాటు అందుబాటులో ఉండి యాత్రికులకు ఉచితంగా వైద్య సేవలు, మందులు అందజేస్తారు. మూడు అంబులెన్సులు, అదనంగా 108, 104 వాహనాలు, బైక్ అంబులెన్సులను సిద్ధం చేశారు. అవాంఛనీయ సంఘటనలు, నేరాలు, దొంగతనాలు జరగకుండా చూడడానికి ప్రత్యేక మొబైల్ బృందాలు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపుతున్నారు. అగ్రిప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్పందించడానికి వీలుగా మూడు అగ్నిమాపక వాహనాలు తీసుకొచ్చారు. మహాశివరాత్రి వేడుకలకు రాజన్న జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. శివరాత్రి సందర్భంగా శివభక్తులు భక్తి శ్రద్ధలతో గండదీపాన్ని వెలిగించి పరవశించి పోతారు. జిల్లాలోని శివాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.

స్వయంభూ దేవస్థానాలు, పురతాన ఆలయాల్లో శివరాత్రి వేడుకలు సోమవారం ప్రారంభంకానున్నాయి. మంగళ, బుధ వారాల్లో కొనసాగనున్నాయి. మంగళవారం మహాశివరాత్రి వేడుకలను జరుపుకోనున్నారు. జిల్లాలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి లక్షలాది మంది భక్తులు తరలిరావడం మొదలైంది. శివాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. ధర్మపురి శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని స్వామి వారలకు అభిషేకం, మహాలింగార్చన, కల్యాణం పూజాది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఇప్పటికే ఆలయానికి రంగులు వేయించి నట్లు ఆయన వివరించారు. విద్యుత్ దీపాలతో అలంకరణ చేయించి, భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, మంచి నీటి వసతి కల్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.శివరాత్రి సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు భక్తుల అభిషేకాలు, దర్శనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 వరకు మహాలింగార్చ న, రాత్రి 11 నుంచి ఒంటి గంట వరకు లింగోద్భవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 1 నుంచి 3 వరకు శివకళ్యాణం, ప్రాత:కాలం 3 నుంచి 4 వరకు రథోత్సవం ఉంటుందని వివరించారు. అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి ఆలయంలోనూ శివరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. టెంట్లు, మంచి నీటి వసతులు కల్పించారు. అలాగే గోదావరితీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సారంగాపూర్ మండలం పెంబట్ల, కోనాపూర్ లోని దుబ్బరాజన్న జాతర బ్రహోత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారం భమయ్యాయి. స్వామివారి సన్నిధిలో పుణ్యహవచన, అంకురార్పణ కార్య క్రమాలను నిర్వహిం చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రసాదాల విక్రయాలు, అర్చన టికెట్ల విక్ర యాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను వెదురు తడకలతో చలువ పందిళ్లు, రంగు రంగుల విద్యుద్దీపాలతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరిం చారు. మంగళవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సామూహిక అభిషేకములు, రాత్రి 9 గంటలకు స్వామి వారి కళ్యాణం, 12 గంటలకు లింగోద్భవం, బిల్వపత్ర సమర్పణమ్, 2న స్వామి వారి గ్రామ సందర్శనం, శోభాయాత్ర, రుద్రహోమం, రథోత్సవం, అన్నపూజ, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.ముస్తాబవుతున్న కోటిలింగాల కోటిలింగాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చే శారు. అధిక సంఖ్యలో భక్తులు గోదావరి స్నానాలకు వస్తారని తగిన ఏ ర్పాట్లు పూర్తి చేశారు. చలువ పందిళ్లు, మహిళలు దుస్తులు మార్చు కోవడానికి గదులు, మంచి నీటి సౌకర్యం కల్పించారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో ఆలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాన్ని చదును చేశారు. ప్రమాదాలు జరుగకుండా గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచనున్నట్లు ఆలయ ఈవో మారుతీ రావు, ఆలయ చైర్మన్ నారా యణరావు పేర్కొన్నారు. ఫ ముక్తేశ్వర స్వామి ఆలయంతో పాటు, శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో, స్వయంభూ కట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. హన్మకొండ వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేళ పాంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు కోలాహలంగా జరుగుతాయి. రుద్రేశ్వరి, రుద్రేశ్వరులకు మంగళస్నానాలు చేయించి వధూవరులుగా చక్కగా అలంకరిస్తారు. మంగళవారం ఉదయం మూడింటికే స్వామికి సుప్రభాత సేవ, మంగళవాయిద్య సేవ, మహాగణపతికి నవరసాభిషేకం నిర్వహించిన తర్వాత రుద్రేశ్వరుడికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం చేస్తారు. సాయంత్రం ఆరింటికి శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహిస్తారు.

### అంతర్జాతీయ విమానాలపై నిషేధం కొనసాగింపు

#### మరోమారు ఉత్తర్వులుజారీచేసిన డిజిసిఎ

న్యూఢిల్లీన్యూఢిల్లీ,ఫిబ్రవరి28: అంతర్జాతీయ విమానాలపై విధించిన నిషేధాన్ని భారత్ మరోసారి పొడిగించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు అంతర్జాతీయ ప్రయాణీకుల విమానాల రాకపోకలపై నిషేధం అమలులో ఉంటుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) సోమవారం తెలిపింది. అయితే అంతర్జాతీయ కార్గో విమానాలు, డీజీసీఏ అనుమతించిన విమానాలు, బబుల్ విమాన సర్వీసులపై ఈ నిషేధ ప్రభావం ఉండదని పేర్కొంది. గత ఏడాది నవంబర్ 26 నాటి సర్క్యులర్‌ను పాక్షికంగా సవరించినట్లు తెలిపింది. ఈ మేరకు డీజీసీఏ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో 2020 మార్చి 23న విధించిన అంతర్జాతీయ ప్రయాణీకుల విమానాల రాకపోకలపై నిషేధం కొనసాగుతున్నది. అయితే కొన్ని దేశాలతో కుదిరిన బబుల్ ఒప్పందం మేరకు అంతర్జాతీయ విమాన సర్వీసులు నడుస్తున్నాయి. కాగా, గత ఏడాది డిసెంబర్ 15 నుంచి అంతర్జాతీయ విమాన సేవలను పూర్తిగా పునరుద్ధరిస్తామని డీజీసీఏ ప్రకటించింది. అయితే ఒమిక్రాన్ వేరియంట్, కరోనా థర్డ్ వేవ్ నేపథ్యంలో ప్రధాని మోదీ సమీక్ష అనంతరం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 28 వరకు నిషేధాన్ని పొడిగించింది. మరోవైపు దేశంలో కరోనా కేసులు చాలా వరకు తగ్గాయి. అయితే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, అంతర్జాతీయ విమానాల పునరుద్ధరణపై ప్రభావం చూపింది. దీంతో తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు డీజీసీఏ తెలిపింది. అయితే ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తరలించేందుకు 'ఆపరేషన్ గంగా' పేరుతో ప్రత్యేక విమానాలను భారత్ నడుపుతున్నది. ఉక్రెయిన్ గగనతలం మూసివేయడంతో పొరుగు దేశాలైన రొమేనియా, హంగేరి, పోలాండ్‌తో సహా అనేక మధ్య యూరోపియన్ దేశాల నుంచి విమానాలు, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా భారతీయులు, భారత విద్యార్థులను తరలిస్తున్నది. దీనికి ఆయా దేశాలు తమ సహకారాన్ని భారత్‌కు అందిస్తున్నాయి.



## దోనూర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవము

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండలం దోనూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవము ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమ మేధస్సును ఉపయోగించి సైన్స్ పరికరాలు తయారు చేశారు. అదేవిధంగా పర్యావరణ కాలుష్యం, సౌర విద్యుత్తు, పౌష్టికాహారం, మూఢనమ్మకాలు తదితర అంశాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాశెట్టి రమేష్, ఉపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్, దావనపల్లి రమేష్, కాశెట్టి శారద, రజిత మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిశీలించి, పరిష్కారం చేయాలి

### - అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జిల్లా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను జిల్లా స్థాయి అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా



కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ప్రజల నుంచి 68 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యలను అధికారులు తక్షణమే పరిశీలించి ప్రజలకు విశ్వాసం కలిగించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకట మాధవరావు, ఏవో రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల జిల్లా సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా తెలంగాణ మాజీ సర్పంచ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఏర్పడింది. అధ్యక్షులుగా మచ్చ నారాయణ, ఉపాధ్యక్షులుగా నరసయ్య,ప్రధాన కార్యదర్శిగా బాల ముకుందం, కోశాధికారిగా విద్యాసాగర్ రావు, గౌరవ అధ్యక్షులుగా వెల్మల రాంరెడ్డి, సలహాదారుగా



ఎన్నం కిషన్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా శారద, కార్యవర్గ సభ్యులుగా రమాదేవి ఎన్నికయ్యారు. మాజీ సర్పంచ్ లకు ప్రతి నెల పదివేల రూపాయలు పెన్షన్ ప్రకటించాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ స్కీం వర్తింపజేయాలని, భూమిలేని మాజీ సర్పంచ్ లకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, హెల్త్ కార్డులు,బస్ పాసులు ఇవ్వాలని అంతేకాకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు ఓటు హక్కు కల్పించాలని మాజీ సర్పంచ్ ల సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## కుల వివక్షకు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

**చిగురుమామిడి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం లోని రామంచ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గ్రామ సర్పంచ్ గుంటి మాధవి తిరుపతి అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తాసిల్దార్ సయ్యద్ మొబిన్ అహ్మద్ హాజరయ్యారు. గ్రామాల్లో అందరూ కుల మతాలకతీతంగా కలిసి మెలిసి ఉండాలని, ఎవరైనా కుల వివక్షకు ప్రోత్సహిస్తే కఠిన



చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి మండల విద్యాధికారి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కిషన్ రెడ్డి, వార్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, దళిత సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కై ఆధ్వర్యంలో 199వ ఫుడ్డు డ్రైవ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ కు చెందిన స్కై ఫౌండేషన్



ఆధ్వర్యంలో ఆదివారం 199 వ వారం అన్నదాన కార్యక్రమం జరిగింది. సిటీలోని పలు రహదారుల ఫుట్ ఫాత్ లపై నివసిస్తున్న అనాథలకు ఈసందర్భంగా ఫుడ్డు ప్యాకెట్లను అందచేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు పెంటుకర్ సుచిత్ర, నిశాంత్, ఇర్ఫాన్, సాకేత్, అఖిల్, శ్రీనాథ్, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల శ్రీ చైతన్య స్కూల్ పోచమ్మవాడ లో సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫేర్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులు తయారు చేసిన సాంకేతిక పరికరాలను పరిశీలించి, పనిచేసే



విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకొని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి, ప్రధాన కార్యదర్శి శరత్ రావు, పవన్, స్కూల్ ప్రిన్సిపాల్ గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

### మన ఊరు మన బడి కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల

**చిల్పూర్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో పలు కార్యక్రమాలను మరియు మన ఊరు మన బడి ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజవరం, చిల్పూర్, మల్కాపూర్, చిన్న పెండ్యాల, గ్రామాలలో ఎమ్మెల్యే రాజయ్య మరియు జెడ్పీ చైర్మన్ %డ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మరియు జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి 7,289.54 కోట్లు ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ కు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో తీర్చిదిద్దాలి. పాఠశాలను సందర్శించి నిధులు ఎన్ని కావాలో చెప్తే తప్పకుండా నిధులు విడుదల చేయడానికి నా వంతు కృషి చేస్తా పాఠశాల ప్రతి తరగతి గదిని పరిశుభ్రంగా ఉంచాలి. ప్రైవేట్ పాఠశాలలో ఏ విధంగా ఉన్నాయో అలాంటి పరికరాలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు నా వంతు కృషి చేస్తా మన ప్రభుత్వ పాఠశాలలో వచ్చే జూన్ మాసం నుండి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం కూడా నిర్వహించకుందాం. పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాలు (వాష్రూమ్, లైబ్రరీ, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటీ, ప్రొజెక్టర్) ఇలాంటి మరెన్నో పరికరాలను మన ఊరు మన బడి కార్యక్రమంలో తప్పకుండా



నిర్వహించకుందాం, ఈ విద్య సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 10/10 గ్రేడ్ తెచ్చుకున్న విద్యార్థులకు నా వంతుగా రూ. 20,000 గిఫ్ట్ ఇస్తా అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిత - బాలరాజు, చిల్పూర్ గుట్ట చైర్మన్ శ్రీధర్ రావు, సర్పంచ్ తిరుమల- కృష్ణమోహన్, యంపిటిసి లలిత - శ్యామ్ కుమార్, ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, హెచ్ఎం ఆకుల కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజ్, మండల అధ్యక్షులు రమేష్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్, దిశ కమిటీ సభ్యులు రమేష్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రాజన్ బాబు, నాయకులు మహిపాల్, యాకూబ్, రంగు రవి, ఎడ్ల శ్రీను, మల్లయ్య, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలకై బీజేవైఎం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీ కై ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ భృతి చెల్లించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని స్థానిక అంబేద్కర్ పార్క్ ముందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి జగిత్యాల జిల్లా ఇంచార్జ్ బండారి గాయత్రి, జిల్లా అధ్యక్షులు జగదీష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసగిస్తూ ఉందని ఆరోపించారు. నిరుద్యోగ యువకులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ పైశాచిక ఆనందాన్ని పొందుతూ బాంచన్ దొరా అనే విధంగా అహంకారపు రజాకార్ల పాలనను కొనసాగిస్తున్నారన్నారు. పన్నెండు వందల మంది ఆత్మబలిదానం మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలన చేస్తోందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలంటూ విషం కక్కుతున్నారని మండిపడ్డారు. మభ్యపెట్టే మాటలతో నిరుద్యోగులను మోసం చేస్తూ కొలువులు లేని ఈ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా, లిక్కర్ మాఫియా మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి స్పందించకుండా మౌనం పాటించడం సిగ్గుచేటని, కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ ఉద్యోగాలు భర్తీ చేస్తున్న ముఖ్యమంత్రి నిరుద్యోగుల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చెయ్యడంలో జాప్యం



ఎందుకని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుంటే ముఖ్యమంత్రి ఫామ్ హౌస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నిరుద్యోగుల ఉద్యోగ నోటిఫికేషన్‌పై బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టే సంతకాల సేకరణలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు, నిరుద్యోగులు, అన్ని వర్గాలు భాగస్వాములై ప్రభుత్వాన్ని ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేంతవరకు ఉద్యమానికి మద్దతు ప్రకటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోరుట్ల రాజు,ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కుడుకల రఘు, పసునూరి ఆనంద్, యమ వినోద్, భీమనాతి విజయ్, మిట్టపల్లి శివ ప్రసాద్, శంభోజి వివేక్, నవీన్, గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బి.సి., ఎస్.టి. ఎస్.సి,ల రాజ్యస్థాపనకై స్వరాజ్య పాదయాత్ర

**జనగామ ఫిబ్రవరి 28 ( ప్రజామంటలు):** బి.సి., ఎస్.టి. ఎస్.సి, ల రాజ్యస్థాపన కై స్వరాజ్య పాదయాత్ర తెలంగాణ రాష్ట్రము మార్చి 15 న ప్రారంభమౌతుందని దళిత శక్తి ప్రోగ్రామ్ జిల్లా కమిటీ అధ్యక్షులు చిరంజీవి మహారాజ్



తెలిపారు. జనగామ జిల్లా ధర్మకంచ డా. బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో దళిత శక్తి ప్రోగ్రామ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చిరంజీవి మహారాజ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఉన్న 3 కోట్ల మంది బి.సి. ఎస్.సి, ఎస్.టి ప్రజల రాజ్య స్థాపనకు దళిత శక్తి ప్రోగ్రామ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. విశారదన్ మహారాజ్ 2022 మార్చి నెల 15 తేదీన కన్షీరాం జయంతి పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నుండి లక్ష మందితో 8000 వేల కిలమీటర్ల "స్వరాజ్య పాదయాత్ర" ప్రారంభిస్తారని, తెలంగాణరాష్ట్రంలో ఉన్న33 జిల్లాల మీదుగా ప్రయాణిస్తూ 2023 మార్చి నెలలో 15 తేదీన 10 లక్షల మందితో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న బి.సి., ఎస్.సి, ఎస్.టి ప్రజల కన్నీళ్ళను, కష్టాలను తీర్చడానికి మ కష్టాలకు గురి చేస్తున్న వారిని నిలదీయడం కోసం డా.విశారదన్ మహారాజ్‌గారు "స్వరాజ్య పాదయాత్ర" చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు శేఖర్ మహారాజ్, పరశురాం మహారాజ్, కిష్టయ్య మహారాజ్, వెంకట్ స్వామి మహారాజ్, ప్రభాకర్ మహా రాజ్, మండల బాధ్యులు, సురేష్ మహారాజ్, లక్ష్మణ్ రవి, భానుప్రసాద్, మహారాజ్, సురేష్, అనిల్, రవి మహారాజ్ పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఇబ్రహీం పట్నం మండలము బర్దిపూర్ గ్రామ పంచాయతీ వద్ద పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ/ ఎస్టీలపై జరిగే సాంఘిక దురాచారాలు, అసమానతలు, అంటరానితనం, అస్పృశ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తహశీల్దార్ మాహేశ్వర్ గారు పైఅంశాలపై మాట్లాడుతూ.... అందరూ సమానమే అని కుల విబేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. అలాగే గ్రామంలో గల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ. ఉమా సాగర్ మాట్లాడుతూ.... గ్రామంలో కుల బహిష్కర , కుల వివక్ష లాంటి ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. భర్తీ పూర్ మరియు వేములకుర్తి గ్రామంలోని పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెర్ ను సందర్శించి అక్కడ ప్రదర్శించిన ప్రయోగాల గురించి విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ మాహేశ్వర్, ఎస్.ఐ. ఉమాసాగర్, ఎంపీడీవో ప్రభు, ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచులు సంగం సాగర్, సున్నం నవ్య శ్రీ, మరియు సున్నం సత్యం, జజాల జగన్, ఆర్.ఐ భూమేశ్, హెచ్.డబ్ల్యు.ఓ మానస , పంచాయతీ కార్యదర్శి వినయ్, ప్రధానోపాధ్యాయుడు రమేష్, వి.ఆర్.ఓ. రాజయ్య , అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమృత హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**కథలాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య



శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డా. భార్గవి సత్యవతి, చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. వై. భార్గవి సత్యవతి ఎండి ఫిజిషియన్ మాట్లాడుతూ మాతృ శిశుమరణాలు జరగకుండా, పౌష్టికాహారం తీసుకుంటూ, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. డా.జి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ.... ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ మొదటి ఐదు ఓపిలను ఉచితంగా చూడబడుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 లకు పైగా పేషెంట్లకు ఉచిత కన్సల్టేషన్ ద్వారా బీపీ చెకప్, షుగర్ పరీక్ష, బ్లడ్ గ్రూపింగ్, గుండె వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సిబ్బంది దీకొంఢ రాజు, స్టాఫ్ ప్రణయ్, మహేందర్, సంధ్య, శశిధర్, శ్రీకాంత్, మహేష్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్ డా. రవిశంకర్

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతలు వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్స్ దోహదపడతాయని ప్రముఖ వైద్యులు, సోషల్ వర్కర్ డా. రవి శంకర్ అన్నారు. సోమవారం స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనకు డా. రవిశంకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ లు వినియోగపడతాయని అన్నారు.



అలాగే విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ఇక్కడి విద్యార్థుల ఆవిష్కరణలు ఎంతో ఆసక్తిని పెంచి ఆకట్టుకొన్నాయని రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

### మహాశివరాత్రి ఉత్సవాలకు

## ముస్తాబైన లొంక రామేశ్వర ఆలయం

**కథలాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** పోతారం లొంక రామేశ్వర స్వామి ఆలయం శివరాత్రి శోభను సంతరించుకుంది. మహాశివరాత్రి ఉత్సవానికి లొంక



రామేశ్వర స్వామి ఆలయం ముస్తాబైంది. లొంక రామేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి జాతరకు విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంగళ,బుధవారల్లో జాతర నిర్వహిస్తున్న తరుణంలో జాతర కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు సర్పంచ్ ధర్మపురి జలంధర్, ఎంపిటిసి పులి శిరీష హరిప్రసాద్ లు పేర్కొన్నారు.మంటపంలో మహాలింగార్చన,లింగోద్భవ సమయంలో స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజలు, భక్తుల దర్శనాల అనుమతి,బుధవారం జాతర మహోత్సవం, అన్నదాన కార్యక్రమానికి అన్ని రకాల వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు.గతేడాది కంటే ఈ సంవత్సరం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వాటర్, శానిటేషన్ వంటివి వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొంటారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## జనగామ జిల్లా ముదిరాజ్ మహాసభ

### మహిళా అధ్యక్షురాలిగా రేఖ

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డా.బండ ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ముదిరాజ్



మహాసభ మహిళా అధ్యక్షురాలిగా జనగామ జిల్లా పెంబర్తి గ్రామ ఉప సర్పంచ్, టిఆర్ఎస్ జనగామ మండల మహిళా అధ్యక్షురాలు చిన్నబోయిన రేఖ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు అశోక, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల ఘటన, ప్రధాన కార్యదర్శి రాజు,ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు బుస మల్లేశం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె బోయిన అశోక్, జనగాం జిల్లా అధ్యక్షులు నీళ్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, మత్స్యశాఖ డైరెక్టర్ నీల రాజు, మండల అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య, గంగ బోయిన ఉప్పలయ్య, రమేష్ ,ఉపేందర్ ,అశోక్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాలలో సైన్స్ దినోత్సవం



**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన, సైన్స్ క్విజ్, సైన్స్ ఉపకరణాలు,పలు ప్రయోగాలు చేయించి విజ్ఞాన మేళాలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 28న సర్ సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ను ఆయన చేసిన కృషి భారత రత్న, నోబెల్ బహుమతి పొంది దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న తీరును తెలియజేస్తూ, జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం సందర్భాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లా లలిత, బి. విద్యారాణి, బి. భాగ్యలక్ష్మి, సిహెచ్. జగదాంబ, ఆర్. స్వరూప ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి లు పాల్గొన్నారు.

## నారాయణలో వైజ్ఞానిక వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** పట్టణంలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా జరిగింది. విద్యార్థులు సృజనాత్మకంగా తయారు చేసిన వైజ్ఞానిక రూపాలు ఆహూతులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మూఢ విశ్వాసాలను విడనాడి సంపూర్ణ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా మూఢ విశ్వాసాల పేరుతో హత్యలు జరుగుతుండటం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజిఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం చైతన్య, కోఆర్డినేటర్లు రాజు, స్రవంతి, ఆర్ఐ సత్యం, అకడమిక్ డీన్ చిన్నన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## బిజెపి నాయకుల పరామర్శ

**మల్లాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు గుండంపల్లి ఉప సర్పంచ్ వేణు, తాత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయ. వీరి వెంట మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు గుయ్యా మల్లేష్, బీజేపీ మండల కార్యదర్శి పురాణం హరిప్రసాద్, బీజేవైఎం నాయకులు తోట్ల నరేష్, హిందూవాహిని టౌన్ ఉపాధ్యక్షులు శివరాత్రి శంకర్ తదితరులు ఉన్నారు.

## హిమ్మత్‌రావు పేట్‌లో శివపార్వతుల కళ్యాణం

**కొడిమ్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండలం లోని హిమ్మత్ రావు పేట్ గ్రామంలో శివపర్వాతుల కళ్యాణం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు అందరికి



అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు ఏంఆర్వో స్వర్ణ,సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్ ఉపసర్పంచ్ లత శ్రీ -శ్రీనివాస్ న్యాయవాది ఎండీ అక్బర్, యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, సర్పంచ్ లు మల్యాల అనిత -నరేష్, బొడ్డు విజయ లక్ష్మి -రమేష్, ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, తునికి నర్సయ్య, మల్యాల మహిపాల్,కో ఆప్షన్ నసిర్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, మొగిలి రాకేష్, ఆకునూరి మల్లయ్య, బండి రాజేందర్, బోలుమల్ల గంగరాజాం, ఎద్దికాయల శ్రీనివాస్, కుంటూరి మహేష్, నరెడ్ల గౌతమ్, చెల్ల లక్ష్మణ్, జీడిగే సాయి, అర్చకులు పలువురు భక్తులు హిమ్మత్ రావు పేట్, దబ్బుతిమ్మయ్య పల్లి, రాంసాగర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ వారి స్కాలర్షిప్ లు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ ఎస్.కె.ఎన్.ఆర్. జూనియర్ కా లేజ్ గర్ల్స్, బాయ్స్ కాలేజ్ లో మలబార్ గోల్డ్ వారి




అధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 7 లక్షల రూపాయల విలువ గల స్కాలర్ షిప్స్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ.... ఇది చాలా మంచి కార్యక్రమమని, మార్కుల ప్రాతిపదికన నిరుపేద విద్యార్థులకు ఇవ్వడం ద్వారా ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, వ్యాపారంలో వచ్చిన లాభంలో కొంత దాతృత్వం చేయటం అనేది చాలా గొప్ప విషయం అని ముఖ్యంగా విద్యార్థుల కోసం ఇవ్వడం మంచి విషయం అని తనను ఆహ్వానించి తన చేతుల మీదుగా విద్యార్థులకు ఇవ్వడం మలబార్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్, మలబార్ కరీంనగర్ స్టోర్ సభ్యులు, ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు. అనంతరం కాలేజీ ప్రిన్సిపల్ పలు అభివృద్ధి పనుల నిమిత్తం వినతి పత్రాన్ని అందజేశారు.

## ఏఐసీసీ జనరల్ సెక్రటరీతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఏఐసీసీ జనరల్ సెక్రటరీ తారిక్ అన్వర్ తో ఆదివారం రాష్ట్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా పార్టీ డిజిటల్ సభ్యత్వం,



తదితర అంశాలపై చర్చించినట్లు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. పీసీసీ మాజీ ప్రెసిడెంట్ పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో ఈ సందర్భంగా లంచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు గీతారెడ్డి, కె.జానారెడ్డి, సంభాని చంద్రశేఖర్, మాజీ పీసీసీ ప్రెసిడెంట్ వి.హన్మంతరావు, సంగారెడ్డి ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , హుడా మాజీ ఛైర్మన్ కోదండరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీరాములు నాయక్, ప్రచార కమిటీ కన్వీనర్ అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండల కేంద్రానికి చేందిన సినియర్ పాత్రికేయులు గజ్జేల శ్రీనివాస చారి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి



సత్యం. వారి వేంట కోడిమ్యాల మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మాజీ కేడిసిసిబి డైరేక్టర్ గుడి మాల్లిఖార్జున్ రెడ్డి, మాజి సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, యం.పి.టి.సి సభ్యులు జమల్పురి రాజేంధర్, మల్యాల శోభన్, పి.ఎ.సి.యస్. డైరేక్టర్ భూషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజమల్లు, నాయకులు జితేంధర్ రెడ్డి, ముమ్మాడి స్వామి, కంచర్ల రవి కట్ల చిరంజీవి, యూత్ కాంగ్రెస్ నాయకులు సొమ వేంకి, చొక్కాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 2న జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశం

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము, ధర్మపురిలో శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవములు (జాతర)-2022 తేది:14-03-2022 నుండి 26-03-2022 వరకు అత్యంత వైభవోపేతముగా జరుగును. ఈ బ్రహ్మోత్సవములు (జాతర) సందర్భముగా జాతర రోజులలో ప్రతిరోజు వేల సంఖ్యలో రాష్ట్ర నలుమూలల నుండియే గాక ఇతర రాష్ట్రముల నుండి భక్తులు/యాత్రికులు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకుందురు. వారి సౌకర్యార్థమై తగిన వసతుల మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షములో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మార్చ్ 2న మధ్యాహ్నం 12 గంటలకు బస్టాండ్ ప్రక్కన గల న్యూ టి.టి.డి. కళ్యాణ మండపము నందు వివిధ శాఖల అధికారులతో కోవిడ్-19 నిబంధనలకు అనుగుణముగా జాతర సమన్వయ సమావేశము ఏర్పాటు చేశారని ఈవో ఎస్. శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి సమావేశమునకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరు కావలసినదిగా కోరారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలకు అవగాహన

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** పట్టణ వార్డులలో మరియు కాలనీల యందు పట్టణ పారిశుద్యము, స్వచ్ఛ భారత్




మరియు స్వచ్ఛ సర్వేక్షన్ లపై ప్రజలకు అవగాహన కల్పించిన తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ సన్మానించడం జరిగినది. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... కళాబృంద సభ్యులు పట్టణ ప్రజలకు తడి, పొడి చెత్త వేరు చేయడం పై మరియు పరిసరముల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారని వారి సేవలను కొనియాడుతూ సన్మానించుకోవడం జరిగినదని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2022 లో భాగంగా మన దేశంలోని అన్ని నగరాలను కవర్ చేస్తూ భారత ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహిస్తోందని, అలాగే పట్టణ ప్రజలు జగిత్యాల పట్టణమును స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో ముందజలో ఉంచుతూ వోటింగ్ చేయాలని పిలునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 లో జగిత్యాల పురపాలక సంఘం కు తెలంగాణలో "జగిత్యాల మున్సిపాలిటీ" మొదటి ర్యాంకు సాధించుటకు గాను సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఈ క్రింది లింక్ ఓపెన్ చేసి సమాధానం ఇవ్వండని తెలిపారు.

https://ss-cf.sbmurban.org/#/feedback

https://ss-cf.sbmurban.org/#/feedback

ఇట్టి కార్యక్రమములో తెలంగాణ సంస్కృతిక సారథి సభ్యులు పరుశారం గౌడ్, పలిగిరి రాజేందర్, మహిపాల్, మాలిక్ తేజ, ప్రవీణ్ కుమార్, భోగే అశోక్, సురేష్ నాయక్, సనీటరీ ఇన్స్పెక్టర్ రాము, ఈఈ జింక శ్రీకాంత్, స్వచ్ఛ సరవేక్షన్ ఆపరేటర్ చందు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాస విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** సేవాభారతి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వాల్మీకి



ఆవాసం లోని విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు చింతలపల్లి గంగారెడ్డి- సత్యవతి దంపతులు దుస్తులు, పుస్తకాలు అందజేశారు. మేడిపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన గంగారెడ్డి హైదరాబాద్‌లో వ్యాపారరీత్య స్థిరపడ్డారు. గంగారెడ్డి-సత్యవతిల షష్టిపూర్తి సందర్భంగా వాల్మీకి ఆవాసం లోని నిరుపేద విద్యార్థులకు రూ.40 వేల విలువైన దుస్తులు కుట్టివ్వడంతో పాటు విద్యార్థులకు అన్నదానం చేశారు. గంగారెడ్డి మేన కోడలు వెల్మ సమతరెడ్డి, వల్లంపల్లి సర్పంచ్, వెల్మ నవీన్ రెడ్డి (బచ్ పన్ స్కూల్ కరస్పాండెంట్) చేతుల మీదుగా సోమవారం ఆవాస విద్యార్థులకు దుస్తులు, నోట్ బుక్ లు పంపిణీ చేశారు. అనంతరం వెల్మ సమతరెడ్డి-నవీన్ రెడ్డి లు మాట్లాడుతూ.... విద్యార్థులు బాల్యం నుండి కష్టపడి చదువుతూ ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. క్రమశిక్షణ తో ఎదిగిన మీరు రాబోయే రోజులలో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయిల్నేని రవీంధర్ రావు, ఆవాసం కమిటీ సభ్యులు డా. గుండేటి ధనంజయ, ఆవాస సహ కోశాధికారి ఎలగందుల కైలాసం, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు త్వరలోనే బందు : మోసగిస్తున్న సీఎంపై కేసు పెట్టాలి

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** కేసీఆర్ ఏ పథకం చేపట్టిన ఇంతేనని దళితబంధు పథకం త్వరలో బందయ్యే పథకమని ఇప్పుడే సీఎంపై 420 కేసు నమోదు చేయాలని




బిజెపి దళితమోర్చా జిల్లా అధ్యక్షులు ఎలగుర్తి లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో ఫైలట్ ప్రాజెక్ట కింద చేపట్టి ఓ నాలుగు వందల మందిని ఎంపిక చేసి వంద శాతం దళిత బంధు ఇస్తామని ప్రకటించిన సిఎం మాటలు ఆరంభ శూ రత్వమే అయ్యాయన్నారు. కేవలం 17 మందికి దళిత బంధు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని పేర్కొన్నారు. గత ఏడాది నవంబర్ 4 న రెండు నెలల్లో ఎనభై లక్షల మంది దళితులందరికి దళిత బంధు అమలు చేస్తామని ఎవరు ఆపినా ఆగదని సిఎం ప్రకటించారని ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. దళిత బందును రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరికి అమలు చేయాలని కేవలం నియోజక వర్గానికి వంద మందిని ఎంపిక చేయడం విడ్డురంగా ఉందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో శాస్త్రీయత లేదని కేవలం తెరాస కార్యకర్తలను ఎంపిక చేయడం అన్యాయం అన్నారు. దళిత బందును రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేస్తామని ప్రకటించి మోసగించిన ముఖ్యమంత్రి పై చీటింగ్ కేసు నమోదు చేయాలని లేకుంటే మంత్రి కొప్పుల ఈశ్వర్ ను జగిత్యాల జిల్లాలో ఎక్కడా తిరుగనివ్వకుండా అడ్డుకుంటామని బిజెపి దళితమోర్చా జిల్లా అధ్యక్షులు ఎలగుర్తి లక్ష్మినారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు మర్రిపెల్లి సత్యం, భూమి రమణ కుమార్, పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, టాకూర్ పవన్ సింగ్, కస్తూరి సత్యం లు ఉన్నారు.

# మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** చాలీచాలని దర్జీ వృత్తిలో కొనసాగుతున్న మేరు కులస్తులను ప్రోత్సాహించేందుకు మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అల్ సీనియర్



సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంఘ కార్యాలయంలో దర్జీల(టేలరింగ్) దినోత్సవం సందర్భంగాతెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశిష్ట టేలర్ రాపర్తి సత్తయ్య, సత్తమ్మ దంపతులను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడుహరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ల చేతుల మీదుగా ఘనంగా సన్మానించి విశిష్ట టేలర్ అవార్డును అందజేశారు.

ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సాధారణ వస్త్రాన్ని కత్తిరించి, కలిపి కుట్టి ఓ రూపు తెచ్చేది దర్జీలేనని, ఆ దుస్తులు మనిషికి దర్జాను తీసుకువస్తాయన్నారు. రెడీమేడ్ దుస్తుల రంగ ప్రవేశం తో దర్జీల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.గతంలో మాదిరిగా ప్రోత్సాహం లేకపోవడంతో ఆదరణ కరువైందని వీరికి సైతం మేరు బంధు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని తమ సంఘం తరపున కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, మున్సిపల్ యాకూబ్, నారాయణ, దేవేందర్ రావు, హన్మంత్ రెడ్డి, ప్రకాష్, ఈశ్వరయ్య, కిషన్, సత్యనారాయణ, పబ్బా శివానందం, కరుణ సీనియర్ సిటిజెన్స్ జిల్లా డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో
# జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

**తరిగొప్పుల పిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనే సదుద్దేశ్యంతో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, సైన్స్ పట్ల జిజ్ఞాసను పెంచుకునేందుకు గాను జాతీయ సైన్స్



సంబరాలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మెట్టుగారి అయిలయ్య గారు మాట్లాడుతూ నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినపుడే ప్రగతి సాధ్యమని పాఠశాల స్థాయి నుంచే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందు కోవాలన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని, అప్పుడే విదేశాల కంటే ముందంజలో ఉంటుందని తెలిపారు. సివి రామన్ సైన్స్ రంగంలో అత్యంత అద్భుతమైన సమస్యలను సునాయాసంగా చేధించి వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాల ముందు భారత దేశాన్ని శక్తి వంతంగా చూపించారు.ఆయన రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన రోజునే దేశ వ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. సైన్స్ రంగవల్లిక, సైన్స్ ప్రయోగాలు వంటి కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయరావు, కార్యదర్శి భాగ్యలక్ష్మి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జంగ వీరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బానోతు రవీందర్, గాదె జోసెఫ్ బేబి, మచ్చ చిరంజీవులు, కట్ల యాదగిరి, మహ్మద్ యూసుఫ్ పాషా, చిదురాల శ్రీనివాస్, కొండం రజని, జీడికంటి నర్సయ్య, కందకట్ల నీరజా, అన్వర్ సుల్తానా, కొండపర్తి కళావతి, కౌడ లక్ష్మి నారాయణ, సిఆర్పి తాటికొండ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీ విజేతలకు బహుమతీ ప్రదానం

**మెట్‌పల్లి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** డా. కల్వకుంట్ల సంజయ్ సహకారంతో మెట్ పల్లి అంబెద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన జట్లకు బహుమతులు ప్రదానం చేసిన మెట్ పల్లి మున్సిపల్ ఛైర్పర్సన్ రానవేని సుజాత సత్యనారాయణ, మరియు ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఈ పోటీల్లో బాయ్స్ విభాగంలో మెట్ పల్లి, మేడిపల్లి, కొడిమ్యాల్ మొదటి మూడు స్థానాల్లో నిలవగా, అమ్మాయిల విభాగంలో బీర్పూర్, ధర్మపురి, మెట్ పల్లి జట్లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు స్థానిక నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పట్టణం 52వ డివిజన్ లో డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ అఖిల్ ఫిరోజ్.



కరీంనగర్ పట్టణం జ్యోతినగర్ 59వ డివిజన్ అంగన్వాడీ స్కూల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ గందె మాధవి, టీచర్ కాత్యాని మరియు ఆరోగ్య సిబ్బంది.

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** విద్యార్థులు రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతికతను అంది పుచ్చుకొని ముందుకు సాగాలని సెయింట్ ఆల్ఫోన్స్ ఎస్ పాఠశాల హెచ్ఎం ఆర్. సురేఖ అన్నారు. సోమవారం అంతర్జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో



విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు గా సిస్టర్ సుజాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా పలువురు విద్యార్థులు సైన్స్ అంశాలను గూర్చి చర్చించారు. విద్యార్థులు తయారుచేసిన కొన్ని ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ ఎం సురేఖ, ఇతర ప్రముఖులు బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల సైన్స్ ఉపాధ్యాయ హెచ్ఎం అభినందించారు.

## గుడుంబా అమ్మకానికి వేలం

**మల్లాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** పాత దామరాజ్ పల్లి నందు "గుడుంబా అమ్మకానికి కొందరు వేలం వేస్తున్నారని" ఖచ్చితమైన సమాచారం ఉండటం తో మా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ, మరియు స్టాఫ్ గ్రామానికి వెళ్లడం జరిగింది .గ్రామం నందు ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే వారిమీద కఠినచర్యలు తప్పవని




హెచ్చరించడం జరిగింది. గ్రామ సర్పంచ్, మరియు గ్రామ పెద్దమనుషులు, పాతదామరాజ్పల్లి గ్రామాన్ని "గుడుంబా రహిత, గంజాయి రహిత గ్రామంగా" ప్రకటించుకున్నామని తెల్పడటం జరిగింది. గుడుంబా మరియు గంజాయి ఎవరైనా అమ్మినా, కలిగి ఉన్న వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెల్పడటం జరిగింది. చట్ట వ్యతిరేకమైన చర్యలు గ్రామంలో జరుగుతున్నట్టు ఎవరికయినా సమాచారం ఉంటే మాకు తెలియచేసి డిపార్ట్మెంట్కు సహకరించ వలసినదిగా గ్రామ ప్రజలను కోరడం జరిగింది. అలాగే గంజాయి నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

## నవోదయ కమ్యూనిటీ హాల్‌లో పల్స్ పోలియో

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** సనత్ నగర్ సెగ్మెంట్ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ నవోదయ కమ్యూనిటీ హాల్ లో చిన్నారులకు పల్స్ పోలియో



కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనార్టీ అసోసియేషన్ నాయకులు ఈసందర్భంగా పోలియో కేంద్రంలో వాలంటీర్‌గా పనిచేసి స్థానికులకు సాయం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండీ. షేక్ జావిద్, నాయకులు ఎండీ ఫజిల్, షేక్ హుస్సెన్, అన్వర్ పాషా, షాహేద్, రుక్కుద్దీన్, చాంద్ పాషా, అజమ్, అక్రం, మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## వర్ష కొండ హైస్కూల్‌లో "జాతీయ సైన్స్ దినోత్సవం"

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఇందులో భాగంగా పిండి





పదార్థాలను గుర్తించడం, ప్రోటీన్స్ గుర్తించడం, కాపర్ సల్ఫేట్ నుండి వాటర్ ను తీసివేయుట, హైడ్రో క్లోరిక్ కరిగించి హైడ్రోజన్ వాయువు ను ఏర్పాటు చేయుట, న్యూటన్ మూడవ నియమం యాక్షన్ టు రియాక్షన్ వంటి ప్రయోగాలు, అలాగే రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి కలిగి వుండాలని, మానవ జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు రాజేందర్, ఇమ్మను, ఎల్. మురళి, ఇబ్రహీం లు పాల్గొన్నారు.



శివ పార్వతి కళ్యాణోత్సవానికి ముస్తాబవుతున్న కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ (బావుపేట) శివాలయం



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఎలాబోతారం నుండి గొడిశాల వైపునకు వెళ్లే రోడ్డు పెద్ద మొత్తంలో గుంతలుగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని సైదాపూర్ ఎస్ఐ చల్లా మధుకర్ రెడ్డి దృష్టికి వాహనదారులు తీసుకెళ్లగా ఎస్సై చల్ల మధుకర్ రెడ్డి వెంటనే స్పందించి గుంతలను పూడ్చిన పోలీసులు.



మల్యాల మండల కేంద్రంలో గల అంబేద్కర్ యువజన సంఘం వద్ద 0–5 వయస్సు గల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

తరిగొప్పుల మండల కేంద్రములో పల్స్ పోలియో సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన డబ్ల్యుహెచ్ఓ స్టేట్ మానిటర్ ఆపిసర్ డా. శ్రీధర్ మరియు ఢిఐఓ డా. రాము



## అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్ స్వరూప

**చిగురుమామిడి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని ఇందుర్తి గ్రామంలో మూడో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు నూతనంగా నిర్మిస్తున్న సి.సి. రోడ్ల



తో పాటు డ్రైనేజీ లను నూతన గ్రామ పంచాయతీ భవన పనులను సైతం స్థానిక వార్డు సభ్యులు చింతపూల శ్యామల తో కలిసి పరిశీలించిన సర్పంచ్ అందే స్వరూప స్వామి. నాణ్యమైన రోడ్లను పోయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. త్వరత్వరగా గ్రామ పంచాయతీ భవనం తోపాటు గ్రామంలోని సిసి రోడ్లను డ్రైనేజీలు వెంటనే పూర్తిచేసే విధంగా పనులు గ్రామంలో చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుల్లూరి రాజు, పులి వీరవ్వ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, కాంట్రాక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ వద్ద మరియు స్కూల్ ఆవరణలో నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఐదు సంవత్సరములు నిండిన ప్రతి పిల్లలకు వేయించాలని సూచిస్తూ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించినరు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఎన్ఎంలు, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్స్, పాల్గొన్నారు.







శివరాత్రి సంధర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామిని సతి సమేతంగా వెళ్లి దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గొడిసెల రాజేశం గౌడ్. వారిని దేవాలయ ప్రధాన అర్చకులు భీమన్న శాస్త్రి, మరియు ఆలయ సిబ్బంది శాలువతో సత్కరించారు. వారి వెంట ఉన్న ప్రముఖ వ్యాపార వేత్త గుడాల సత్యం గౌడ్, సల్లూరి రాజు గౌడ్

## ఘనంగా జాతీయ సైన్స్ దినత్సవ వేడుకలు

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ధర్మపురి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పలు రకాల సైన్స్ వర్కింగ్ మోడల్స్ ని తయారుచేసి ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రసాయన శాస్త్రవేత్త, ధర్మపురి వాస్తవ్యులు డా. చంద్రకాంత్ గడిపెల్లి విద్యార్థులకు సైన్స్ గొప్పదనాన్ని, సివి రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రాజన్న అధ్యక్షత వహించగా, పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, నాందేవ్, సైన్స్ ఉపాధ్యాయులు స్వర్ణకుమారి, రాజేష్, జహీరుద్దీన్, స్వప్న మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బస్తీలు, కాలనీల్లో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### డిప్యూటీ స్పీకర్ టీ.పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ సెగ్మెంట్ పరిధిలోని సీతాఫల్ మండి డివిజన్ మధురానగర్ లో రూ 2.46 కోట్లతో నూతనంగా నిర్మించిన జీ.హెచ్.ఎమ్.సీ. కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. అలాగే రూ 27 లక్షల నిధులతో చేపట్టిన సీవరేజీ పనులకు సంబందించిన శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....50 సంవత్సరాల కాలంలో చేపట్టని పనులను కూడ తాము ప్రారంభించి పూర్తిచేశామన్నారు. పేద, సామాన్యులకు కూడ అందుబాటులో ఉండేలా ఫంక్షన్ హాల్స్ ను సికింద్రాబాద్ లో తీర్చిదిద్దుతున్నామని, సీతాఫలమండీ లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ తరహాలో అడ్డగుట్టలో రూ. 2.25 కోట్లు, లాలాపేట లో రూ. 6.9 కోట్లతో కొత్తగా ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. మధురానగర్ కాలనీ తో పాటు షాబాజ్ గూడ, శ్రీనివాస్ నగర్, అశోక నగర్ ప్రాంతాల్లో సివరేజ్ సమస్యల పరిష్కారానికి రూ.27 లక్షలతో కొత్త సివరేజ్ లైన్ నిర్మాణాన్ని ప్రారంభించమని తెలిపారు. కొత్తగా సికింద్రాబాద్ పరిధిలో



సివరేజ్ సమస్యల పరిష్కారానికి రూ. 5.50 కోట్లతో 70 పనులను చేపట్టనున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. మధురానగర్ కాలనీ లోని ఎస్ ఆర్ ఆసుపత్రిలో డాక్టర్ సంజీవ్ రెడ్డి ఏర్పాటు చేసిన ఛారిటబుల్ ట్రస్ట్ ను ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, జోనల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ దశరద్, జలమండలి జీ ఎం రమణా రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు ఆశా లత, వై కృష్ణ, మధురిమ, తెరాస యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మధురానగర్ కమ్యూనిటీ భవనాన్ని అగ్రిమెంట్ ప్రకారం సకాలంలో చక్కగా నిర్మించిన కాంట్రాక్టర్ ను డిప్యూటీ స్పీకర్ ఈసందర్భంగా సన్మానించారు.

### పసుపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

# రైతు ఐక్యవేదిక నాయకులు

**మెట్ పల్లి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రైతులు పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్రమానసిక ఆవేదనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



మార్చి 3వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే రైతు మహాపాదయాత్ర కార్యక్రమంలో రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ పాదయాత్రకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన రైతులతో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తమ తమ రాజకీయ పార్టీల జెండాలను పక్కనపెట్టి స్వచ్ఛందంగా రైతుల పక్షాన రాజకీయాలకతీతంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి రైతు మహా పాదయాత్ర ముఖ్య ఉద్దేశము పసుపు పంటకు క్వింటాలుకు రూ 15,000 మద్దతు ధర చెల్లించడంతో పాటు పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని, మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పన్నాల తిరుపతిరెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి,నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షుడు గురిజెల రాజారెడ్డి, రైతు ఐక్యవేదిక నాయకులు కాటిపెల్లి నాగేశ్వర్ రెడ్డి, క్యాత%శీ% సాయిరెడ్డి, బందెల మల్లయ్య, కొత్తపెల్లి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** దక్షిణ కాశీగా ధర్మపురి క్షేత్రం పేరు గాంచడానికి కారణ భూతమైన శ్రీ రామ



లింగేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా దేవస్థానం ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, ఆస్థాన వేద పండితులు బొజ్జా శర్మ, ముత్యాల శర్మ అర్చక పురోహితులు బొజ్జ సంతోష్, సంపత్, రాజగోపాల్ శర్మ, అర్చకులు దేవల్ల విశ్వనాథ శర్మ సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేశారు. ధర్మపురి క్షేత్ర సమీపంలోని శ్రీ అక్కపెల్లి రాజేశ్వర దేవస్థానంలో, చెన్నోజు ప్రసాద్ నేతృత్వం లోని నూతన పునరుద్ధరణ కమిటీ, అర్చకులు బూస ప్రవీణ్ కుమార్, జనమంచి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఏటా ఆశేష భక్తులు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా విద్యుద్దీపాలంకరణ లాంటి సకల ఏర్పాట్లు చేశారు. ధర్మపురి క్షేత్రంలో గోదావరి ఒడ్డు నగల మార్కండేయ మందిరంలో శివ రాత్రి సందర్భంగా క్షీరాభిషేకం, బిల్వ పత్రాది ప్రత్యేక పూజలనొనరిస్తున్నట్లు పద్మశాలి సేవా సంఘం బాధ్యులు వివరించారు. ధర్మపురి మండలంలోని నేరెల్ల గ్రామ సమీపాన దట్టమైన అటవీ క్షేత్రంలోగల సాంబశివుని దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జైన తదితర పలు గ్రామాల్లో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు.

# ఆధునిక కథా శైలిలో దిట్ట పిలకా గణపతి శాస్త్రి

### జస్టిస్ నాగమారుతీ శర్మ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఆధునిక కథా శైలి రచనల్లో దిట్ట పిలకా గణపతి శాస్త్రి అని సీ.బీ.ఐ. న్యాయస్థానం విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ నాగ మారుతీ శర్మ అన్నారు. శ్రీత్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై ఎందరో మహానుభావులు శీర్షిక నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా పిలకా గణపతి శాస్త్రి జయంతి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా జస్టిస్ నాగ మారుతీ శర్మ పాల్గొని మాట్లాడుతూ.... గణపతి శాస్త్రి రచించిన విశాల నేత్రాలు నవల ఆంధ్ర పత్రికలో ధారావాహిక సీరియల్‌గా వచ్చి తెలుగు సమాజంలో సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. నలభై సంవత్సరాల జీవిత కాలాన్ని ఆ నవల లో కథాంశంగా తీసుకుని నాటి మారుతున్న సమాజ పరిస్థితులను చిత్రించారని వివరించారు. జ్ఞానం సముపార్జనతో పాటు జ్ఞానాన్ని పంచుకోవడం ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ....



ఆకాశ వాణి లో లలిత గీత ల ప్రసారం తొలి కార్యక్రమంలో గణపతి శాస్త్రి గీతం ఒకటి అని తెలిపారు. గీత రచయితగా కావ్య రచయితగా కూడా ఆయన ప్రతిభావంతులన్నారు. కవి జల్ది విద్యాధర రావు మాట్లాడుతూ... గణపతి శాస్త్రి ప్రతిభకు తగిన గుర్తింపు రాలేదని బాధ వ్యక్తం చేశారు. గాన సభ ప్రెసిడెంట్ కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్, విశ్వ సాహితి కార్యదర్శి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ రహిత మండలంగా మార్చడంలో

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కరీంనగర్ రురల్ ఏసీపీ విజయసారథి

**చిగురుమామిడి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** గంజాయి మరియు మత్తుపదార్ధాల నిర్మూలనపైన చిన్న ముల్కనూరు లోని మోడల్ స్కూల్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ రురల్ ఏసీపీ, విజయసారథి మాట్లాడుతూ.... డ్రగ్స్ పైన ప్రతి ఒక్కరు మూకుమ్మడిగా పోరాటం చేయాలని చిగురుమామిడి మండలం ని డ్రగ్స్ రహిత మండలం గా మార్చాలని ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల మనిషి యొక్క మెదడు తన ఆధీనంలో లేకుండా పోయి క్షణికావేశాలకు లోను అయ్యే అవకాశం ఉన్నదని తద్వారా నేరప్రవృత్తి అలవడుతుందని ఆయన అన్నారు. మత్తు పదార్థాలను సరఫరా చేసినట్లుగాని,







మత్తుపదార్థాలను సేవించిన గాని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు ముఖ్యంగా యువకులు మత్తుకు బానిస కావడం వల్ల జీవితంలో ముందుకు వెళ్లకపోవడమే కాకుండా చెడు వ్యసనాల వల్ల నేరప్రవృత్తి అలవాటు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు డ్రగ్స్ కి దూరంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆయన కోరారు. ఈరోజుల్లో ఎక్కువగా యువత మరియు విద్యార్థులు గంజాయి కి అలవాటు పడుతున్నారని, ఆలాంటి వారిని చట్టం ప్రకారం శిక్షించడం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ సిఐ శశిధర్ రెడ్డి, చిగురుమామిడి ఎంపీడీఓ. విజయలక్ష్మి, ఎం.ఈ.ఓ. విజయలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎక్సైజ్ సిఐ. ఇంద్రప్రసాద్, ఎస్సై సరిత, ఎం.ఈ.ఓ. విజయలక్ష్మి చిగురుమామిడి ఎస్ ఐ సుధాకర్ పాటు బ్లూ కోల్ట్ సిబ్బంది శ్రీనివాస్, పరుశురాం, భిక్షపతి పాల్గొన్నారు.

# అలరించిన నారాయణ సైన్స్ ఎక్స్పో

**కరీంనగర్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం కట్టరాంపూర్ లో గల నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న శృజనాత్మకత నైపుణ్యాలు, వెలికితీయడానికి సైన్స్ ఎక్స్పో ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా డా. ఎస్ తిరుపతి పాల్గొని విద్యార్థులకు సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఏం చైతన్య రావు, అకాడమిక్ డీన్ మోసిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు

# శానిటైజర్ ఆటోమెటిక్ మెషిన్ వితరణ

**హుజూరాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజా మంటలు):** కందుగుల జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సారబుడ్ల మహేందర్ రెడ్డి అధ్యక్షతన సర్పంచ్ పడిదం ప్రభావతి, ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు బాల వికాస సంస్థ అధ్యక్షులు రాజమౌళి సెన్సార్ శానిటైజర్ ఆటోమెటిక్ మెషిన్, థెర్మల్ స్క్రీనర్ ని, హ్యాండ్ వాష్ లని అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొట్టె సబిత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శారద, ఓరుగంటి తిరుపతి, నాగిరెడ్డి, సమ్మయ్య, విజయలక్ష్మి, నక్క ప్రసన్న లక్ష్మి, సరళ, పంచాయతీ సెక్రటరీ రంజిత్, సిఆర్పి రంగు దామోదరా చారి, సిబ్బంది రాములు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వాస్తుశిరోమణి, విశ్వధరణి జాతీయ సేవా పురస్కారం అందుకున్న డా. కాసోజు రాజేశ్వరాచార్యులు

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** హైదరాబాద్ మహానగరం బిర్లా సైన్స్ సెంటర్‌లో వాస్తు శిరోమణి, విశ్వధరణి జాతీయ సేవా గౌరవ పురస్కార



అవార్డులను అందుకున్నారు. జనగామ పట్టణ ప్రముఖ పురోహిత అర్చకులు డా. కాసోజు రాజేశ్వరాచార్యులు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు బ్రిటిష్ వరల్డ్స్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత విశ్వధరణి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవాలలో బాగంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శాంతి కృష్ణ సేవాసమితి అధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవాలలో ప్రముఖ పురోహిత అర్చకులు, పురోహితరత్న, జ్యోతిష్య శిరోమణి, డా. కాసాజు రాజేశ్వరాచార్యులుకి "వాస్తుశిరోమణి", విశ్వధరణి జాతీయ సేవా గౌరవ పురస్కారం లభించింది.

# సామాజిక మిత్రుల ఔదార్యం

### పేద మహిళలకు రూ. 1.16 లక్షల సాయం

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** భర్తను కోల్పోవడమే కాకుండా అద్దె ఇంట్లో ఉంటూ, పిల్లల పోషణ తో పాటు చదువు ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ నిరుపేద మహిళ కుటుంబానికి ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.16 లక్షల సాయం అందించి అండగా నిలిచారు. రాష్ట్రం, విజయనగరం జిల్లా హాస్పెట్ కు చెందిన గుండ మధు ఓ హోటల్లో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా ఏడాది క్రితం కరోనా తో మధు మరణించాడు. దాంతో భార్య రమాదేవి తన ఇద్దరు పిల్లలతో పాటు మధు మొదటి భార్య కుమారుడి తో కలిసి ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. రమాదేవి స్థానికంగా కస్టమర్ల



ఆర్డర్ల పై వంటలు వండుతూ కుటుంబాన్ని పోషిస్తుంది. రమాదేవి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుండగా సి ఏ చదువతున్న పెద్ద కుమారుడి ఫీజు చెల్లించలేక చదువు అపివేసే స్థితి ఏర్పడింది. వీరి దీనస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ అక్కడి మిత్రుల ద్వారా తెలుసుకొని పేద మహిళ కుటుంబానికి సాయం అందించాలని ఫేస్ బుక్ లో ఫిబ్రవరి పోస్ట్ చేశాడు చేశాడు. స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందన ఎన్నారై లు రూ. 1.16 లక్షలు రమాదేవి బ్యాంక్ ఖాతాకు పంపించారు. వాటితో ఫీజులు చెల్లించడం తో పాటు వారు ఉంటున్న ఇంట్లోనే మెస్ ఏర్పాటు చేసుకున్నారు. అలాగే భవిషత్ ఖర్చుల కోసం రూ. 20 వేలు ఫిక్స్ డిపాజిట్ చేయించారు.

# రాజీ మార్గమే 'రాజమార్గం'

### లోక్ అదాలత్‌లను వినియోగించుకొండి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఏండ్ల తరబడి కోర్టులు, స్టేషన్ లు వెంట తిరగడం కన్నా న్యాయస్థానాలు కల్పిస్తున్న లోక్ అదాలత్ లను వినియోగించుకొని, కేసుల బాధ నుంచి విముక్తి పొందాలని సికింద్రాబాద్ రెండో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రైల్వే కోర్టు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాసమల్ల సాయికిరణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే కోర్టు ఆవరణలో లోక్ అధాలత్ కార్యక్రమ నిర్వహణపై రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పీపీ, జీఆర్పీ, ఆర్పీఎఫ్ అధికారులతో కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే మార్చి 12న సికింద్రాబాద్ రైల్వే కోర్టు ఆవరణలో



నిర్వహించే నేషనల్ లోక్ అధాలత్ కు పెద్ద సంఖ్యలో కేసు దారులు తరలి వచ్చి పరస్పర అవగాహనతో పరిష్కారించుకొనేలా ప్రజలకు వివరించాలని కోరారు. కోర్టుల్లో నానాటికి పేరుకుపోతున్న కేసుల సంఖ్య లక్షలు దాటుతోందని, లోక్ అధాలత్ ల వలన పెద్ద సంఖ్యలో కేసులు పరస్పర అవగాహనతో ఒక్క రోజులోనే పరిష్కరించబడటంతో అటు విక్టిమ్స్, ఇటు ఆక్యూజుడ్ లు ఉపశమనం పొందుతారని అన్నారు. గత ఏడాది డిసెంబర్ లో తాము నిర్వహించిన లోక్ అదాలత్ లో ఒక్క రోజులోనే 1400 కేసులు పరిష్కరించబడటం ఒక రికార్డు అని అన్నారు. పెద్ద కేసులను మినహాయిస్తే చిన్న కేసులను లోక్ అధాలత్ ల ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు. జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఛైర్మన్ ఈ. తిరుమల దేవి ఆధ్వర్యంలో లోక్ అధాలత్ లను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com